జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 14-3-2025 www.prajajyothinews.com పేజీలు : 10

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



- నార్మల్ డెలివరీలను పెంచండి
- యాదాద్రి భువనగిరి జిల్లా ఉప వైద్యధికారి శిల్పని

3 లో..



నిడమనూరు,మార్చి 13(ప్రజాజ్యోతి): రంగుల పండుగకు వేళైంది.. చిన్నా పెద్ద, ఆడా మగ తారతమ్యం లేకుండా రంగుల ప్రపంచంలో మునిగిపోనున్నది. హోలీ.. హోలీల రంగ హోలీ.. చెమ్మకేళిల హోలీ.. అని పాడుకునేందుకు ప్రజానీకం సిద్ధమైంది. కామదహనాలను వాడవాడలా నిర్వహించారు. హోలీల రంగ హోలీ చమ్మకేళిరె హోలీ.. అంటూ రంగుల పండుగను ఆనందోత్సవాల మధ్య చిన్నా పెద్దా తేడాలేకుండా జరుపుకొంటారు. పల్లె, పట్టణం, గల్లీ, వాడా ఎక్కడైనా ఈ రంగుల పండుగను జరుపుకొనేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఈ పండుగ కేవలం రంగులకే కాకుండా దావత్‌లకు కూడా పెద్ద పండుగనే. స్నేహితులు, బంధువులంతా కలిసి ఆనందంగా గడుపుతారు. ఫాల్గుణ మాసంలోని పౌర్ణమి రోజు ఈ పండుగ వస్తుంది.

7 లో..

# హోలీ ఆనందాల కేళీ



-నేడు హోలీ పండుగ -రంగుల కొనుగోళ్లతో దుకాణాల వద్ద సందడి -సహజరంగులు వినియోగించాలని పర్యావరణవేత్తల సూచన -పలుచోట్ల కామ దహనాలు

## లేఅవుట్ల క్రమబద్ధీకరణ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

రేషన్ బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేవు

జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్



2 లో..

మిర్యాలగూడ, మార్చి13, ( ప్రజాజ్యోతి): లేఅవుట్ ల క్రమబద్ధికరణ పై ప్రజల కు సంపూర్ణ అవగాహన కల్పించాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని మిర్యాలగూడ మునిసిపల్ ప్రత్యేక అధికారి, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మున్సిపల్ అధికారులు సిబ్బందిని ఆదేశించారు . మిర్యాల గూడ మున్సిపాలిటీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా గురువారం కార్యాలయానికి వచ్చిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు సిబ్బంది మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.

## వయోవృద్ధులు, దివ్యాంగుల ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



4 లో..

# లేఅవుట్ల క్రమబద్ధీకరణ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

## రేషన్ బియ్యం పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేవు

### జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ, మార్చి13, ( ప్రజాజ్యోతి):**
లేఅవుట్ ల క్రమబద్ధికరణ పై ప్రజల కు సంపూర్ణ అవగాహన కల్పించాలని, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని మిర్యాలగూడ మునిసిపల్ ప్రత్యేక అధికారి, నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మున్సిపల్ అధికారులు సిబ్బందిని ఆదేశించారు . మిర్యాల గూడ మున్సిపాలిటీ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా గురువారం కార్యాలయానికి వచ్చిన అదనపు కలెక్టర్ శ్రీనివాస్ కు సిబ్బంది మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం మునిసిపల్ కార్యా లయ మీటింగ్ హాలులో జరిగిన అధికారులు, సిబ్బంది, వార్డు ఆఫీసర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ గురించి దరఖాస్తు దారులు మున్సిపాలిటీకి వస్తే అవగాహన ఉన్న అధికారిగాని, సిబ్బందిని గానీ హెల్ప్ డెస్క్ లో ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు అందించి త్వరగా క్రమబద్ధికరిణ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. ఆస్తి, నీటి పన్ను వంద శాతం వసూలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశిం చారు . విధులు పట్ల సిబ్బంది అంకితభావంతో పని చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా ప్రతి వార్డులో నీటి సరఫరా, పారిశుధ్య పనులు సంపూర్ణంగా చేయాలని, ఫిర్యాదులు రాకుండా చూడాలని వార్డు ఆఫీసర్లను ఆదేశించారు.

**రేషన్ షాపులకు బియ్యం సరఫరా యధాతతం :**
రేషన్ షాపుల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా లబ్ధిదారులకు బియ్యం అందిస్తున్నామని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. జిల్లాలో ప్రజా పంపిణి వ్యవస్థ ద్వారా మార్చి నెల ఒకటో తారీకు నుండి చౌక ధరల దుకాణా లకు బియ్యం 50 శాతం మాత్రమే సరఫరా చేశారని ఆయన దృష్టికి తీసుకెళ్లగా రెండు రోజులు మాత్రమే బియ్యం ప్రజలకు అందలేదని,ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందిస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా జిల్లాలోనిమున్సిపాలిటీలు, గ్రామపంచాయతీ లలో వేసవిలో తాగు నీటి ఇబ్బంది కలగకుండా చర్యలుతీసుకుంటున్నామని ఆయన అన్నారు. ఆయన వెంట మిర్యాల గూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్, మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్, డిఇఇ బి.వెంకన్న టీపిఓ సోమయ్య, టీపిఎస్ అంజయ్య ఉన్నారు.

# కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు




**చింతలపాలెం మార్చి 13 (ప్రజాజ్యోతి):**
ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత అయ్యే వరకు ఉద్యోగ ఫలితాలను, నియామాకాలు నిలిపివేయాలని కోరుతూ చింతలపాలెం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా నాయకులు చింత్రియాల బాలచంద్రుడు మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని చెబుతూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ జరగకుండా గ్రూప్ ఉద్యోగ ఫలితాలను, నియామాకాలు విడుదల చేస్తూ మాదిగ, మాదిగ ఉప కులాలకు తీరని అన్యాయం చేస్తున్నారని, స్వార్ధ పర వర్గీకరణ వ్యతిరేక శక్తులకు రాష్ట్ర ప్రభుత్వం తలవొగ్గి వర్గీకరణ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. దానికి ప్రభుత్వం మాదిగల చేతుల్లో తగిన రాజకీయ మూల్యం చెల్లించాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కణితి ప్రశాంత్ మాదిగ, సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు దేవపొంగు ఆరోన్ మాదిగ, అరేకంటి బిక్షం మాదిగ, నాయకులు చింత్రియాల సోమయ్య మాదిగ, కాస్తల సుధాకర్ మాదిగ, చింత్రియాల గోపి మాదిగ, ఆముదాలపాటి ప్రభుకుమార్, నందిగామ వెంకటేశు ,కందుకూరు బాల యేసు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ (టి బి) వ్యాది పట్ల గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలి

## వ్యాధి నిర్మూలనకు తక్షణ చర్యలు చేపట్టాలి

### ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారి డాక్టర్ బ్లేస్సి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి పుట్టల శ్రీనివాస్




**దామరచర్ల,మార్చి13, ( ప్రజాజ్యోతి ):**
ప్రపంచంలో నాలుగింట ఒక వంతు వ్యాప్తి చెందుతున్న క్షయ ( టిబి ) వ్యాధి పట్ల గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని, వ్యాధి నివారణ కోసం తక్షణ చర్యలు చేపట్టాలన్నారు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి డాక్టర్ బెస్లీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్టల శ్రీనివాస్ లు కోరారు. దామరచర్ల మండలంలోని స్థానిక ఇండియా (అల్ట్రాటెక్ ) సిమెంట్ కర్మాగారం కార్యాలయంలో దామరచర్ల మండల వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన క్షయ వ్యాధి నిర్మూలన పై అవగాహన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.క్షయ, టీబి వ్యాధి అనేది బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ అని ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు దగ్గు తుమ్మడం ఉమ్మి వేయడం ద్వారా గాలి లో కలుస్తుందని తద్వారా ఆరోగ్యవంతమైన వాళ్లకు వ్యాపిస్తుందని ప్రపంచ జనాభాలో నాలుగింట ఒక వంతు క్షయ వ్యాధితో బాధపడుతున్నారని వారు తెలిపారు. క్షయ వ్యాధి అనాదికాలం నుండి అనారోగ్యాలకు, మరణాలకు ప్రధాన కారణం అవుతుందని, ఈ వ్యాధిని పురాతన మానవ వ్యాధుల్లో ఒకటిగా ప్రజలు నమ్ముతూ వస్తున్నారని అన్నారు.ఏళ్ల తరబడి క్షయ వ్యాధి అనేది వైద్యపరమైన చిక్కులను, సామాజిక, ఆర్థిక ఇబ్బందు లను కలిగిస్తున్నాయన్నారు . క్షయ వ్యాధి మైక్రో బ్యాక్టీరియం, ట్యూబర్క్యులోసిస్ వల్ల వస్తుంది అని శ్వాసకోశ మార్గం ద్వారా వ్యాపిస్తుందని క్షయ వ్యాధి సోకిన వ్యక్తులలో 10 శాతం మంది వ్యక్తులలో మాత్రమే యాక్టివ్ క్షయ వ్యాధిని కలిగి ఉన్నారని పేర్కొన్నారు. మిగిలిన వారు బయటకి కనబడకుండా ఉంటారని తెలిపారు. గ్రామీణ ప్రజలకు క్షయ వ్యాధి నిర్మూలన కోసం ఆరోగ్యశాఖ అధికారులు పూర్తిస్థాయి అవగాహన కల్పించి వ్యాధి సోకిన వారికి వెంటనే చికిత్స అందించాలనిఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్ర వర్తి, జిల్లా ఆరోగ్య ఉప వైద్య ధికారులు గీత వాణి, వేణుగోపాల్ రెడ్డి, కేసా రవి, ఎండీ మహేష్ డాక్టర్ దస్తగిరి సిమెంట్ కర్మాగార సిబ్బంది మోజేషు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ

**హుజూర్ నగర్ మార్చి 13 (ప్రజా జ్యోతి)**
పట్టణంలోని ఎంపీపీఎస్ ముత్యాలమ్మ వీధి పాఠశాలలో ఘనంగా సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ డీఈవోలుగా ఎంఈఓ లుగా ఉపాధ్యాయులుగా వేషధారణ వేసి అలరించారు. కార్యక్రమంలో ఎంఈఓ సైదా నాయక్ మండల్ నోడల్ ఆఫీసర్ బీరెల్లి శ్రీనివాసరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉదారి రామ తారక, ఉపాధ్యాయులు కళావతి, షర్మిల కుమారి, స్వర్ణలత, అటెండర్ వెంకటమ్మ, కుమారి సిఆర్పి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరికాయ అమ్ముకొనుటకు

# వేలంపాట ధర: 52 లక్షలు

**నార్కట్ పల్లి, మార్చి 13 (ప్రజా జ్యోతి):**



సుప్రసిద్ధ క్షేత్రం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు కొబ్బరికాయలు అమ్ముకొనుటకు వేలం పాటను బి సుధాకర్ ఎంపీడీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శి గీతాంజలి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. వేలం పాటలు పదిమంది పాల్గొనగా, వారిలో ప్రభుత్వ ఉజ్జయింపు ధర కన్నా ఎక్కువగా పాడి 52 లక్షలకు దెందే లింగయ్య వేలంపాటను కైవసం చేసుకున్నారు. వేలం పాట కార్యక్రమంలో గట్టుపల్లి సైదిరెడ్డి, కొండేటి వేణు, పానుగుల శంకర్, దయ్యాల లింగస్వామి, రేగట్టి నరసింహారెడ్డి, దయ్యాల శంకర్, గంట శేఖర్, పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మెడికల్ అసోసియేషన్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 13(ప్రజాజ్యోతి):**



సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనముగా బాధ్యతలు చేపట్టిన కొప్పుల వేణారెడ్డిని గురువారం సూర్యాపేట మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యం లో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.శుభాకాంక్షలు తెలిపిన వారిలో సూర్యాపేట జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు యామ ప్రభాకర్,ఫార్మసిటికల్ డిస్ట్రిబ్యూటర్స్ అధ్యక్షులు ముశం హరి,ప్రధాన కార్యదర్శులు గుండా శ్రీనివాస్,ఊట్కూరి సైదులు కోశాధికారులు చందన లింగయ్య,కర్నాటి వెంకటేశ్వర్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ మనసాని నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# హోళి సంబురాల్లో జాగ్రత్త వహించండి

## పాలకవీడు ఎస్సై లక్ష్మీనరసయ్య

**పాలక వీడు, మార్చి 13(ప్రజా జ్యోతి ):**



హోళీ పండుగ సందర్భంగా పాలకవీడు ఎస్సై లక్ష్మీ నరసయ్య ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దని,సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని ఆయన తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలని, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దని కోరారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని, ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లోద్దని సూచించారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

# ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్‌కు సన్మానం

## డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్,మాజీ కౌన్సిలర్లు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 13(ప్రజాజ్యోతి):** సమాజ సేవలో చల్లా లక్ష్మీకాంత్ సేవలు అభినందనీయమని ఉంద్రుగొండ గిరి దుర్గం డెవలప్మెంట్ చైర్మన్,ప్రముఖ వైద్యులు డాక్టర్.ఊర రామ మూర్తి యాదవ్ తెలిపారు.చల్లా లక్ష్మీకాంత్ సూర్యాపేట ఆర్య వైశ్య మహా సభ కోశాధికారిగా నియామకం ఐనా సందర్భంగా మిత్ర బృందం ఆద్వర్యంలో గురువారం ఆయన కార్యాలయంలో ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చల్లా లక్ష్మీకాంత్ ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా నియామకం ఆ పదవి కే వన్నె తెస్తారని తెలిపారు.చిన్నతనం నుండి స్వయంకృషితో ఎదిగి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు.పేద ప్రజలకు నిత్యవసర సరుకులు,అన్నదానాలు నిర్వహించడం తోపాటు ఎంతోమంది పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం అందించారని కొనియాడారు.రాజకీయంగా అన్ని పార్టీలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నాడని తెలిపారు.మును ముందు ఇంకెన్నో పదవులు అలంకరించి పేద ప్రజలకు సేవలు అందించాలని కొనియాడారు.రాజకీయాల్లో కూడా ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలిపారు.జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా నియమించడము లో సరి ఐన నిర్ణయం తీసుకున్న రాష్ట్ర కమిటీకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జ్యోతి కరుణాకర్,తండు శ్రీనివాస్ గౌడ్,నిమ్మల వెంకన్న,బైరబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ ర్యాంకర్‌కు బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అభినందన



**మిర్యాలగూడ, మార్చి 13,( ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం విడుదల గ్రూప్ వన్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో ర్యాంక్ సాధించిన తేజవత్ అశోక్ నాయక్ ను బంజారా ఉద్యోగులసంఘం,బంజారా సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద శాలువా, బొకెతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా బంజారా ఉద్యోగు ల సంఘం నాయకులు జైత్రం నాయక్,దశరథ్ నాయక్ లు మాట్లాడుతూ నిరుపేద వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన అశోక్ నాయక్ రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర చడం అభినందనీయమన్నారు.కాబోయే డిప్యూటీ కలెక్టర్ అశోక్ నాయక్ ను బంజారా నిరుద్యోగ యువతీ,యువకులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ గురుకు ల పాఠశాలలో చదవి అశోక్ నాయక్ ర్యాంక్ సాధించి పలువురి మన్ననలు పొందడం హర్షణీయమన్నారు.కార్యక్రమంలో శ్రీధర్ గౌడ్, సీతారాం నాయక్,మత్రు నాయక్,రవీందర్ నాయక్, మక్ల నాయక్,శంకర్ నాయక్, నాని నాయక్,జ్యోతి బసు తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - నార్మల్ డెలివరీలను పెంచండి - యాదాద్రి భువనగిరి జిల్లా ఉప వైద్యధికారి శిల్పని

**చౌటుప్పల్, మార్చి 13 (ప్రజాజ్యోతి)** బస్తి దావఖానాలలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఉప వైద్యధికారి శిల్పని అన్నారు.గురువారం చౌటుప్పల్ బస్తీ దవఖానను ఆమె అకస్మాకంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలన్నారు. రోగులకు అవసర పడేమందులను అందు బాటులో ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో నార్మల్ డెలివరిలను పెంచాలన్నారు. వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు.



# ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి అక్రమ సస్పెన్షన్ పై నిరసనగా ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**తుంగతుర్తి, మార్చి 13, (ప్రజా జ్యోతి)** మాజీ మంత్రి శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ నుండి సస్పెన్షన్ కు నిరసనగా గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సందర్భంగా మాజీ ఎంపీపీ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ... గుంతకండ్ల జగదీష్ రెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అక్రమ సస్పెన్షన్ వెంటనే ఎత్తి వేయాలని అన్నారు.ఈ రోజు శాసన సభలో మాట్లాడుతున్న సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం జగదీష్ రెడ్డి పై సస్పెన్షన్ తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే ఆయనను సస్పెన్షన్ చేశారని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలుదీస్తే సస్పెన్షన్ చేయడం సబబు కాదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగానీ రాములుగౌడ్, గుండగానీ దుర్గయ్య, గాజుల యాదగిరి,గోపగాని శ్రీను, అంగోతు నరేష్,గుగులోతు విరోజీ, కొండగడుపుల వెంకటేష్, బొజ్జ సాయి కిరణ్, మల్లేష్, మల్లిఖార్జున్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు

**మద్యం తాగి వాహనాలు నడపవద్దు**

**ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**

**ట్రాఫిక్ ఎస్సై సాయిరాం**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 13(ప్రజాజ్యోతి):** మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవని అదేవిధంగా ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయి రాం అన్నారు.సూర్యాపేటలో స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద ఎస్సై సాయిరాం ఆధ్వర్యంలో వాహన చోదకులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ.ఈరోజు త్రిబుల్ రైడింగ్ చేస్తున్న 12 మంది వాహన చోదకులకు జరీమన విధించడం జరిగిందని తెలిపారు.డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన ఐదుగురుకు,సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్న ఆరుగురికి జరిమానా విధించడం జరిగిందని చెప్పారు. ప్రమాదాల నివారణ కోసమే పోలీసులు పని చేస్తున్నారని,వాహనదారులు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించవద్దని అన్నారు.సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని,నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ట్రాఫిక్ నిబంధనలు,సురక్షితమైన డ్రైవింగ్ గురించి తగు జాగ్రత్తలు తెలిపారు.పోలీస్ సిబ్బంది ఉన్నారు

# కరెంట్ షాక్ తో గేదే మృతి

**తిరుమలగిరి (సాగర్), మార్చి 13 (ప్రజాజ్యోతి):**



విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన ఘటన తిరుమలగిరి సాగర్ మండలంలోని ఆల్వాల గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానిక రైతు మద్దిమడుగు బిక్షం తెలిపిన వివరాల ప్రకారం రోజు మాదిరిగా వ్యవసాయ పొలం వద్ద తన గేదెలు మేత మేస్తుండగా ప్రమాదవశాత్తూ ఒక గేదె విద్యుత్ షాక్ తో చనిపోయింది. మృతి గేదె ను పాడి రైతు బోరునవిలపించారు. గేదె విలువ సుమారుగా 80,000 ఉంటుందని బిక్షం అన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల

**రావన్నపేట మార్చి 13 ప్రజా జ్యోతి**



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెల్లంకిలో స్వపరిపాలనా దినోత్సవం జరిగింది .ఈ కార్యక్రమంలో విద్యార్థులు అధికారులుగా, రాజకీయ నాయకులుగా, ఉపాధ్యాయులుగా వారి వారి పాత్రలను చక్కగా పోషించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా చెన్నోజు సాయితేజ ,డీఈవోగా పి.వర్షిత ,కలెక్టర్ గా ఈ. భవ్య శ్రీ, ఎమ్మెల్యేగా ఎల్.సాయి ,విద్యాశాఖ మంత్రిగా ఆర.శివశంకర్ పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను చైతన్యవంతం చేయుటకుగాను వారికి అవేర్నెస్ పెంపొందించడానికి గాని ఇటువంటి కార్యక్రమాలు దొహదం చేస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఏపీసి చైర్పర్సన్ పులగం సులోచన, ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి ,ఉయ్యాల బిక్షమయ్య ,దూదిగామ సువర్ణ, మందుగుల వెంకటయ్య, కొసనం మాధవి, అంగన్వాడీ టీచర్ జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

# వయోవృద్ధులు, దివ్యాంగుల కై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నల్గొండ మార్చి 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):** వయోవృద్ధులు, దివ్యాంగుల కై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్గొండ జిల్లాలోని, వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో పెద్ద మొత్తంలో వయో వృద్ధులు, దివ్యాంగులు ప్రజా వాణి కి రావడం, వారి సమస్యల పరిష్కారం కోసం క్యూ లైన్లలో నిలబడలేక పోవడం వంటి వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వయోవృద్ధులు, దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ మేరకు వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ అధికారులను ప్రత్యేక ప్రజావాణి నిర్వహణ కై ఇదివరకే ఆదేశించడమే కాకుండా, ఈ ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ, గ్రామీణ అభివృద్ధి, ఇతర శాఖ అధికారులు సైతం హాజరై అక్కడికక్కడే వారి సమస్యలను పరిష్కరించాలని ప్రజావానికి పిలిపించడం జరిగింది. గురువారం నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో సుమారు (49 )మంది వయోవృద్ధులు, దివ్యాంగులు వచ్చేసి వారి ఫిర్యాదుల పరిష్కారానికి దరఖాస్తులను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఒక్కొక్క ఫిర్యాదును పిర్యాదుదారు ఎదురుగానే క్షుణ్ణంగా పరిశీలించి ఆ పిర్యాదు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది. సంబంధిత శాఖల అధికారులను తన వద్దకు పిలిపించుకొని అక్కడే ఫిర్యాదును పరిష్కరించాలని కోరడం జరిగింది. పై స్థాయిలో పరిష్కారం అయ్యే దరఖాస్తులపై దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయడం జరిగింది. మరికొన్ని పరిష్కారం కానీ వాటిని పరిష్కారం కావని, కోర్టు లేదా ఇతర వేదికల ద్వారా పరిష్కారం చేసుకోవాలని ఆమె సూచించారు. కాగా మొదటిసారి నిర్వహించిన వయోవృద్ధులు, దివ్యాంగుల ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులలో దివ్యాంగులకు పెన్షన్ మంజూరు, ఉద్యోగ, ఉపాధి కల్పన, సదరం సర్టిఫికెట్ల దరఖాస్తులు సమర్పించగా, వయోవృద్ధులు పోషణ కోసం దరఖాస్తులను సమర్పించారు. తమ పిల్లలు తమను చూడటం లేదని, తమ బాగోగులను చూసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తులను సమర్పించారు. వయోవృద్ధులైన తల్లిదండ్రులను వారి పోషణ బాగోగులను చూడకుండా కొడుకులు, కూతుళ్లు పట్టించుకోని కేసుల విషయంలో జిల్లా కలెక్టర్ ఆ ఫిర్యాదులపై చట్టప్రచారం చర్యలు తీసుకోవాలని ఆర్డీవోలకు ఆదేశాలు జారీ చేశారు. వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకించి రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ప్రత్యేకంగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల వయోవృద్ధుల సంఘం, అలాగే దివ్యాంగుల సంఘం జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డి.ఆర్.ఓ వై. అశోక్ రెడ్డి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, డిఆర్డిఏ అధికారులు, ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

# అంగన్ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**వలిగొండ మార్చి 13(ప్రజాజ్యోతి న్యూస్):**మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం స్వపరిపాలన దినోత్సవం అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుమారుగా 20 మంది పిల్లలు కలెక్టర్,విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారిగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా వివిధ హొదాలలో విద్యార్థులతొ ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు కనకదుర్గ, అంగన్వాడి టీచర్ కే.దుర్గ ,తల్లులు తదితరు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం”



**నార్కట్‌పల్లి,మార్చి 13( ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ అయిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలను నార్కట్పల్లి మాజీ జెడ్పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం చేకూరుతుందని ఆయన అన్నారు. ఎమ్మెల్సీలుగా నామినేట్ అయిన విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ తరపున సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి మేమున్నాం ఫౌండేషన్ 5వేల ఆర్థిక సాయం.



రాజపేట, మార్చి 13 (ప్రజా జ్యోతి)ః

రాజపేట మండలం రేణికుంట గ్రామానికి చెందిన కొంగరి కవిత ఇటీవల మరణించగా గురువారం మేమున్నాం ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులను పలువురు అభినందించారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**మిర్యాలగూడ, మార్చి 13,( ప్రజాజ్యోతి ):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మారేపల్లి సైదులు ( 60 ) గురువారం మృతి చెందినట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం బక్కయ్య గూడెం గ్రామానికి చెందిన మృతుడు సైదులు బుధవారం బంధువుల వివాహానికి మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ శివారులోని కె ఎస్ ఏ ఫంక్షన్ హాల్ కు హాజరయ్యారు. తిరిగి ఇంటికి బయలుదేరే క్రమంలో కోదాడ- జడ్చర్ల రహదారి దాటుతుండగా తుంగపాడు నుండి మిర్యాలగూడ వైపు వెళ్తున్న యూనికాన్ మోటార్ సైకిల్ అతివేగంగా సైదులు ను ఢీకొట్టగా తలకు కాలికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం నల్లగొండ జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం చనిపోయాడు. మృతుని కుమార్తె సట్టు నాగమణి ఫిర్యాదు మేరకు బైక్ ను అజాగ్రత్తగా,అతివేగంగా నడిపి ప్రమాదానికి కారణమైన మిర్యాలగూడ మండలం ఎర్రకాలువ తండా కు చెందిన ఆటో ప్రసాద్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పల్లె రవికుమార్ గౌడ్ త్వరగా కోలుకోవాలి

**సర్పంచుల సంఘం రాష్ట్ర జాక్ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**



**సంస్థాన్ నారాయణపురం,మార్చి 13, (ప్రజాజ్యోతి) :** కలుగీతా కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ గాయాల నుంచి త్వరగా కోలుకోవాలని సర్పంచ్ల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ కోరారు. రెండు రోజుల క్రితం తెలంగాణ భవన్లో జారిపడడంతో పల్లె రవికుమార్ గౌడ్ కాలుకు తీవ్ర గాయం అయింది. గురువారం హైదరాబాదులోని ఆయన ఇంటిలో పల్లె రవికుమార్ గౌడ్ ను సుర్వి యాదయ్య గౌడ్ పరామర్శించారు. ఈ సందర్భంగా యాదయ్య గౌడ్ మాట్లాడుతూ పల్లె రవికుమార్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలను ముందుండి నడిపించాడన్నారు . జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షునిగా తెలంగాణ ధూంధాం వంటి అనేక పోరాట కార్యక్రమాలను ముందుండి నడిపాడన్నారు. గాయపడిన రవికుమార్ గౌడ్ త్వరగా కోలుకోవాలని కోరారు.

## ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగను జరుపుకోవాలి

**ఎస్సై యాదవేందర్ రెడ్డి**

**మోతె మార్చి 13 (ప్రజా జ్యోతి):**



మోతె మండల ప్రజలు శుక్రవారం జరుపుకునే హెూలీ పండుగను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని ఎస్సై యాదవేందర్ ఒక ప్రకటనలో తెలిపి ప్రజలందరికీ హెూళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎవరిని ఇబ్బందులకు గురి చేయకుండా, ఇతరుల మనోభావాలు దెబ్బ తీయకుండా హెూలీ ని నిర్వహించుకోవాలన్నారు. యువకులు మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సంప్రదాయ రంగులను మాత్రమే వాడాలని కోరారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడిన,అసత్య ప్రచారం చేసిన,ఇతరులను పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేధించిన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని కోరారు.

## తప్పుడు పత్రాలు సృష్టించిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలి

**బాధితురాలు కోట సుశీలమ్మ**

**మోతె మార్చి 13 (ప్రజా జ్యోతి):**



మోతె మండల పరిధిలోని బుర్క చర్ల గ్రామానికి చెందిన కోట సుశీలమ్మ వ్యవ సాయ భూమి సర్వే నెంబర్ 8 లోని సుమారు 22 కుంటల భూమిని తప్పుడు పత్రాలు సృష్టించిన వ్యక్తి దేశ రాజు కొండల్ రావు పై చర్యలు తీసుకోవాలని అక్రమంగా భూమి కబ్జా చేసిన వ్యక్తి కొండ వెంకట నర్సయ్య పై చర్యలు తీసుకోవాలని పలు మార్లు జిల్లా కలెక్టర్ కు మండల తహశీల్దార్ కార్యాలయానికి వెళ్ళి పిర్యాదు చేసిన సమస్య పరిష్కారం కాలేదని బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేసిన ఆమె మాట్లాడుతూ తెలిపారు గడిసిన ప్రభుత్వం లో అధికారులు రాజకీయ నాయకులు నా సమస్యను పట్టించుకోలేదని అధికారుల అండ రాజకీయం అండతో కోర్టులో పిర్యాదు చేసిన నేటికి పరిష్కారం కాకుండా అడ్డుకున్నారని వాపోతు తెలిపింది ఇప్పటికైనా ఈ ప్రభుత్వం అక్రమంగా భూమి కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాకు న్యాయం చేయాలని కోరారు

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కు శుభాకాంక్షలు

**శివాలయం ప్రధానార్చకులు వలివేటి వీరభద్రశర్మ**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 13(ప్రజాజ్యోతి):**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో నూతనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపి,ఆశీర్వచనం అందజేసిన శివాలయం ప్రధానార్చకులు వలివేటి వీరభద్రశర్మ. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రతి రైతుకి న్యాయం జరిగే విధంగా చూడాలని ఆశీర్వదించారు.

## పటేల్ రమేష్ రెడ్డిని కలిసిన వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 13(ప్రజాజ్యోతి):** సూర్యాపేట వ్యవసాయం మార్కెట్ వైస్ చైర్మన్ గా గట్టు శ్రీనివాసు గుప్త ఇటీవల నియామకమై ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గురువారం హైదరాబాదులోని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భముగా గట్టు శ్రీనివాస్ గుప్త కు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షఫీ వుల్ల, వెలుగు వెంకన్న, రమణారెడ్డి, సైదిరెడ్డి, కరుణాకర్,వీరమల్లు, రమేష్ నాయుడు,ధర్మ తదితరులు ఉన్నారు.

## శిశు మరణాలు లేని జిల్లాగా నల్గొండను తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ**

**నల్గొండ మార్చి 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):**



శిశు మరణాలు లేని జిల్లాగా నల్గొండను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ కోరారు. గురువారం ఆమె ఉదయాదిత్య భవన్లో మిర్యాలగూడ డివిజన్ పరిధిలో శిశు మరణాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ప్రసవానంతరం వివిధ కారణాలవల్ల శిశువులు చనిపోవడాన్ని తగ్గించాలని, ఇందుకు వైద్య ఆరోగ్యశాఖతోపాటు, మహిళా, శిశు సంక్షేమ శాఖల అధికారులు కృషి చేయాలని అన్నారు. అవగాహనలోపం, మూఢనమ్మకాలు, సకాలంలో వైద్యం అందకపోవడం తదితర కారణాలవల్ల శిశువులు చనిపోవడానికి వీలులేదని, సాధ్యమైనంతవరకు వారిని బ్రతికించేందుకు ఆశలు, ఏఎన్ఎం లతో సహా, డాక్టర్లు కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా గ్రామస్థాయిలో మహిళ గర్భం దాల్చినప్పటి నుండి వారి ఆరోగ్యంతో పాటు, పుట్టబోయే శిశువు ఆరోగ్యం పట్ల, పుట్టిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేయాలని, పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించడం, పాలు ఎలా పట్టించాలో, ఆ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టంగా తెలియజేసె బాధ్యత ఆశ, ఏ ఎన్ ఎం ల పై ఉందని అన్నారు. అన్నిపీ హెచ్ సి లు,సబ్ సెంటర్లలో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు సిద్ధంగా ఉంచాలని చెప్పారు. శిశువు పుట్టిన తర్వాత 42 రోజుల వరకు గమనిస్తూ ఉండాలని, ఏమైనా సమస్యలు వస్తే తక్షణమే డాక్టర్ దగ్గరికి వెళ్లే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. డాక్టర్లే కాకుండా శిశువు తల్లిదండ్రులు, ఇంట్లోని పెద్దలు శిశువును చూసిన వెంటనే వారికి ఉండే అనారోగ్యాన్ని గుర్తుపట్టే విధంగా వారిలో అవగాహన కల్పించాలని చెప్పారు. శిశువు ప్రాథమిక ఆరోగ్యం గురించి ఆలోచించాలని, బేబీని కాపాడే విషయంలో తల్లి, కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. డాక్టర్లు ప్రతినెల వారి పరిధిలో రెండుసార్లు ఆశ, ఏఎన్ఎం లతో సమావేశం ఏర్పాటు చేసి శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ మాత్రు నాయక్, డాక్టర్ వసుందర, డాక్టర్ స్వరూప, డిప్యూటీ డి ఎమ్ హెచ్ ఓ లు, ప్రాజెక్ట్ అధికారులు, తదితరులు, ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేస్తే సహించబోము

**ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ**

**చివ్వేంల సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 13(ప్రజాజ్యోతి):**




తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మాదిగలకు అన్యాయం చేస్తే తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామి మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు ఉద్యోగ ఫలితాలను నిలుపుదల చేయాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు చివ్వేంల ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొంగల సతీష్ మాదిగ ఆధ్వర్యంలో. మండల కేంద్రంలోనితహసీల్దార్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన దీక్ష కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్ర వీరస్వామిమాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని చెబుతూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ జరగకుండా గ్రూప్ 1 గ్రూప్ 2 ఉద్యోగ ఫలితాలను విడుదల చేస్తూ మాదిగ, మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం చేస్తున్నాడని తెలిపారు. స్వార్థపర వర్గీకరణ వ్యతిరేక శక్తులకు రాష్ట్ర ప్రభుత్వం తలవొగ్గి వర్గీకరణ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. దానికి రాష్ట్ర ప్రభుత్వం మాదిగల చేతుల్లో తగిన రాజకీయ మూల్యం తప్పదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ ప్రక్రియను శాస్త్రీయంగా న్యాయబద్ధంగా అన్ని ఉపకులాలకు సామాజిక న్యాయం జరిగే విధంగా వేగవంతం చేయాలని తెలిపారు. అప్పటిదాకా ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టరాదని డిమాండ్ చేశారు. దీక్ష కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు విజయ్, యల్లయ్య,రాములు, ఈదయ్య, అమ్మయ్య,ఏసు, తేజ, వీరన్న, శ్రీను, నగేష్, నవీన్, వెంకన్న,రామకృష్ణ, శ్రీకాంత్,పుల్లయ్య, శివ,వంశీ, వెంకన్న, చిన్న అమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వలస కార్మికుడు ఆత్మహత్య

**మిర్యాలగూడ, మార్చి 13,( ప్రజాజ్యోతి):**



కార్తిక ఇబ్బందులతో మనస్థాపన చెంది వలస కార్మికుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పట్టణంలోని శరణ్య గ్రీన్ హెూమ్స్ లో గురువారం వెలుగు చూసింది. టూ టౌన్ సిఐ పి.నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం. బి హెచ్ఈఎల్ కంపెనీ గెస్ట్ హౌస్ లో సర్వర్ గా పని చేసే వెస్ట్ బెంగాల్ కు చెందిన బిశ్వజిత్ చక్రబర్తి (44) అతని కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండటంతో మనస్థాపం చెంది బుధవారం రాత్రి గెస్ట్ హౌజ్ లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు . అతని అల్లుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న స్వీపర్‌కు ఆర్థిక సహాయం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 13(ప్రజాజ్యోతి):**




సూర్యాపేట పట్టణ పోలీసుస్టేషన్ లో స్వీపర్ గా పనిచేస్తున్న కనుకు లక్ష్మమ్మ ఏకైక కుమారుడు రమేష్ అనారోగ్యకారణము వలన మరణించాడు. సూర్యాపేట పట్టణ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.వీరారాఘవులు ఎస్సైలు ఆంజనేయులు,సైదులు, ప్రవీణ్,యేదుకొండలు తో పాటు సిబ్బంది సహకారంతో ఆమెకు రూ 42 వేల రూపాయలు ఆర్థిక సహాయము అందజేశారు.

# అశేష భక్త జన సందోహం నడుమ మొదలైన బ్రహ్మోత్సవాలు

- కళ్యాణం కమనీయం రమణీయం - కన్నుల పండువగా గరుడ ముద్ద వితరణ

**సూర్యాపేట రూరల్,మార్చి13(ప్రజాజ్యోతి):** సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి అధ్యయన బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం అర్చకులు బృందం సూత్తందారి శాత్తుమారై నిర్వహించి తదుపరి విష్వక్సేన పూజ పుణ్యాహవా చనం హోమం ప్రారంభించి భక్తులకు కంకణ ధారణ%శ్% చేశారు.అనంతరం ధ్వజహా రోహనం నిర్వహించి భక్తులకు గరుడ ముద్ద ప్రసాదం అందించారు.



**ఎదురు కోలు ఉత్సవం**

సాయంత్రం అశేష భక్త కోటి నడుమ ఎదురు కోలు నిర్వహించారు.చెన్నకేశవ స్వామి వారు ఆశ్వవాహన అధిరోహుడై ఉభయ నాంచారులు అయిన భూదేవి శ్రీదేవి అమ్మవార్లను పరిణయం కోసం ఏదురుకోలు నిర్వహించే కార్యక్రమం పిల్లలమర్రిలో మరింత శోభ సంతరించుకుంటుంది.

**కళ్యాణం కమనీయం**

రాత్రి గ్రామంలోని బొడ్రాయి వద్ద గల ఆలయ కళ్యాణ మండపం నందు శాస్త్రోత్తకంగా భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా కళ్యాణ క్రతువును అర్చక బృందం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రఘువరన్ ఆచార్యులు,యాగ్నీకులు మరింగంటి వరదాచార్యులు ధరూర్ రాఘవాచార్యులు చింతాద రామానుజాచార్యులు ఆలయ ధర్మకర్త ఉమ్మెత్తల హరిప్రసాద్ ,కమిటీ చైర్మన్ గూకంటి రాజాబాబు రెడ్డి వైస్ చైర్మన్ మంగ పండ్ల మల్లికార్జున్ కందగట్ల రాంబాబు బంగారు కృష్ణయ్య ,బంగారి సైదమ్మ మల్లయ్య ,కోనేటి కృష్ణ , రాజు, గంపల శంకర్ కుమ్మరిగుంట్ల జానయ్య,అంకంభిక్షం, తదితర భక్తులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



**గరిడేపల్లి,మార్చి 13(ప్రజా జ్యోతి):** వేసవిలో వడదెబ్బ తగలకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మండల స్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్ ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి డా.వి.నరేష్ మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరగటంతో ప్రజలు ఉదయం, సాయంత్రం వేళల్లో పనులు చేసుకోవాలని అత్యవసర పనులు ఉంటే మాత్రమే మధ్యాహ్నం బయటికి వెళ్ళాలని సూచించారు.వడ దెబ్బ లక్షణాలను, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నరేష్ వివరించారు. తరుచుగా మంచినీళ్ల,మజ్జిగ, నిమ్మరసం,కొబ్బరి నీళ్లు,పల్ల రసాలు తీసుకోవాలన్నారు. రోడ్ల పై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు. మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రభుత్వ ఆఫీసులలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ,తహసిల్దార్ బి కవిత,సిహెచ్ఓ నరసింహ, ఎంఎల్ హెచ్ పి.అశోక్ ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా స్వయం సహాయక

# మహిళా సంఘాలు ఆదాయాన్ని పెంచుకోవచ్చు

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**స్వచ్ఛ శక్తి యూనిట్లో ఆన్లైన్ ద్వారా సోలార్ విద్యుత్ యూనిట్ల లోని బ్యాటరీల పరిస్థితి, ఉత్పత్తి పరిశీలన**



**నల్గొండ మార్చి 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):** సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాలు ఆదాయాన్ని సృష్టించుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోలార్ యూనిట్లను జాగ్రత్తగా పర్యవేక్షణ చేయడం ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, అయిటిపాములలో ఏర్పాటుచేసిన కట్టంగూరు స్వచ్ఛ శక్తి సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక సాయం అందజేయడం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన యూనిట్లను అయిటిపాముల స్వయం సహాయక మహిళా సంఘాలు గ్రామంలో నెలకొల్పడం జరిగింది. ఇందుకు సంబంధించి సుమారు 50 లక్షల రూపాయల చెక్కును రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్వయం సహాయక మహిళా సంఘాలకు అందజేయడం జరిగింది. దీని ద్వారా అయిటి పాముల గ్రామంలో సుమారు 50 గృహాలలో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి చర్యలు తీసుకోగా, వారు ఉత్పత్తి చేస్తున్న సోలార్ విద్యుత్ ఉత్పత్తి, వస్తున్న ఆదాయం, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వచ్ఛ శక్తి యూనిట్లో ఆన్లైన్ ద్వారా సోలార్ విద్యుత్ యూనిట్ల లోని బ్యాటరీల పరిస్థితి, ఉత్పత్తి తదితరాంశాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట కట్టంగూరు రైతు ఉత్పత్తుల సమాఖ్య అధ్యక్షులు సంధ్యాల నరసింహారెడ్డి, స్వచ్ఛ శక్తి కేంద్రం ప్రతినిధి సుధాకర్, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు ఉన్నారు. కాగా విజయవాడ -హైదరాబాద్ జాతీయ రహదారిపై పండ్లు, పూలు మొక్కల తక్కువ ధరలో రైతులకు, ప్రజలకు సరఫరా చేసేందుకు గాను నర్సరీ పెంచేందుకు స్థలాన్ని ఏర్పాటు ఇవ్వాలని నరసింహ రెడ్డి కోరగా అవసరమైన స్థలాన్ని చూడాలని ఆమె తహసిల్దార్ ను ఆదేశించారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోధించాలి




**మోతె మార్చి 13 (ప్రజా జ్యోతి)** గురువారం మండల పరిధిలోని అన్నారిగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే పలు హోదాలలో విధులు నిర్వహించడంతో పాటు ఎమ్మెల్యేగా ఐశ్వర్య, కలెక్టర్గా యశ్వంత్, డీఈవోగా అచ్యుత్, ఎం ఈ ఓ గా శరణ్య, హెడ్మాస్టర్ గా అభిరామ్,అలాగే విద్యార్థులే ఉపాధ్యాయులుగా వేషాధారణ వేసి అలరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు కుర్ర రాములు మాట్లాడుతూ కనిపించిన తల్లిదండ్రులను విద్యను అందించిన గురువులకు గౌరవం తెచ్చి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, బ్రహ్మయ్య, బగ్గులాల్, శంకర్, సంధ్య,స్కూల్ చైర్మన్ అరుణ శ్రీ, ఏలూరు కృష్ణ, చింతలపాటి రవి, అర్వపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బైకు ఢీకొని యువకుడు మృతి

**కోదాడ టౌన్,మార్చి 13 (ప్రజా జ్యోతి):**



ట్రాక్టర్ బైకు ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు ఎక్స్ రోడ్ లో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శాంతినగర్ గ్రామానికి చెందిన తల్లోజు దుర్గా చారి (27) కోదాడ పట్టణంలోని హిందుజా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పని చేస్తున్నాడు పని నిమిత్తం కోదాడ నుండి మేళ్లచెరువు వెళ్తున్న క్రమంలో కాపుగల్లు ఎక్స్ రోడ్ వద్ద కాపుగల్లు గ్రామం నుండి స్పీడ్ గా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో దుర్గాచారికి తీవ్ర గాయాలయ్యాయి. 108 సహాయంతో కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో సూర్యాపేట తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో చనిపోయాడు.

# ఆపరేషన్ జీవన్ రక్ష..

**భువనగిరి రైల్వే స్టేషన్ వద్ద ట్రైన్ నుండి**

**జారి పడిన ప్రయాణీకుడిని కాపాడిన ఆర్పిఎఫ్ సిబ్బంది**

**భువనగిరి,మార్చ్ 13 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణం లోని రైల్వే స్టేషన్ లో తిరుపతి నుండి ఆదిలాబాద్ వెళ్తున్న ట్రైన్ భువనగిరి లో ఆగడం తో ప్రయాణికులు,బాజిరెడ్డి తండ్రి లచ్చయ్య వయస్సు 46సం, నివాసం నిజాంబాద్,ఇతడు తన కూతురు,అశ్విని మరియు స్నేహితుడు శ్రీనివాస్ తో కలిసి ట్రైన్ లో ప్రయాణిస్తు న్నాడు.ట్రైన్ ప్లాట్ ఫార్మ్ నెంబర్ 1 వద్ద భువనగిరి లో ఆగడం తో ఒక్కసారే బాజీ రెడ్డి అనే వ్యక్తి ట్రైన్ నుండి ప్రమాదవ శాత్తు కింద పడడం తో అక్కడే విధుల్లో ఉన్న ఆర్పీఎఫ్ రైల్వే సిబ్బంది వెంటనే తేరుకొని తన ప్రాణాలను,సైతం తెగించి ప్రయాణికుడిని కాపాడడంతో భువనగిరి,ఆర్పీఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ కిష్టయ్య సిబ్బంది ని ప్రశంశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైన్ లో ప్రయాణం చేసేటప్పుడు ప్రయానికులు చాలా జాగ్రత్తగా ఉండాలని.ట్రైన్ డోర్ లో కూర్చోరాదని నియమ నిబంధలను పాటించాలని కోరారు.



# హెూలీ ఆనందాల కేళి..

**- నేడు హెూలీ పండుగ - రంగుల కొనుగోళ్లతో దుకాణాల వద్ద సందడి**

**- సహజరంగులు వినియోగించాలని పర్యావరణవేత్తల సూచన - పలుచోట్ల కామ దహనాలు**



**నిడమనూరు,మార్చి 13(ప్రజాజ్యోతి):**
రంగుల పండుగకు వేళైంది.. చిన్నా పెద్ద, ఆడా మగ తారతమ్యం లేకుండా రంగుల ప్రపంచంలో మునిగిపోనున్నది. హెూలీ.. హెూలీల రంగ హెూలీ.. చెమ్మకేళిల హెూలీ.. అని పాడుకునేందుకు ప్రజానీకం సిద్ధమైంది. కామదహనాలను వాడవాడలా నిర్వహించారు. హెూలీల రంగ హెూలీ చమ్మకేళిరె హెూలీ.. అంటూ రంగుల పండుగను ఆనందోత్సవాల మధ్య చిన్నా పెద్దా తేడాలేకుండా జరుపుకొంటారు. పల్లె, పట్టణం, గల్లీ, వాడా ఎక్కడైనా ఈ రంగుల పండుగను జరుపుకొనేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఈ పండుగ కేవలం రంగులకే కాకుండా దావత్‌లకు కూడా పెద్ద పండుగనే. స్నేహితులు, బంధువులంతా కలిసి ఆనందంగా గడుపుతారు. ఫాల్గుణ మాసంలోని పౌర్ణమి రోజు ఈ పండుగ వస్తుంది.

**-పురాణ కథల ప్రకారం..**
ఈ పండుగ గురించి పురాణాలలో అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. పూర్వం రాక్షసరాజైన హిరణ్యకశిపుని కొడుకు ప్రహ్లాదుడు విష్ణుభక్తుడు కావడంతో తన శత్రువైన విష్ణుమూర్తిని కొలవడం ఇష్టం లేని హిరణ్యకశిపుడు తన కొడుకుని చంపడానికి ఆయన చేసిన ప్రయత్నాలన్నీ విఫలం ఐనాయి. దాంతో తన చెల్లెలు హెూలికను పిలిచి ఒక వస్త్రం ఇచ్చి దీన్ని కప్పుకొని ప్రహ్లాదుడిని తీసుకొని మంటల్లో దూకమన్నాడు. హెూలిక కప్పుకున్న వస్త్రం గాలికి కొట్టుకు పోయింది దానితో హెూలిక మంటల్లో తగలబడిపోయింది. శ్రీమహావిష్ణువు అనుగ్రహం వలన ప్రహ్లాదుడు ప్రాణాలతో బయటపడ్డాడు. హెూలిక దహనానికి గుర్తుగా మనం హెూలీ పండుగను జరుపుకుంటున్నాం. దక్షయజ్ఞం సమయంలో అగ్నికి ఆహుతి అయిన సతీదేవి వియోగాన్ని భరించలేకపోయిన పరమేశ్వరుడు హిమాలయాల్లో తపో దీక్షలో ఉండగా మన్మధుడు పూలబాణం వేసి దీక్ష భగ్నం చేశాడు. ఆగ్రహించిన శివుడు మూడో కన్ను తెరిచి మన్మథుడిని (కాముడు) భస్మం చేశాడు. రతీదేవి కోరికమేరకు మన్మధుని బతికించి ఎవరికీ కనపడకుండా కేవలం రతీదేవికి మాత్రమే కనిపిస్తాడని వరమిచ్చాడు. కామ దహనం చేసిన తర్వాత రోజున హెూలీని జరుపుకుంటున్నాం. శ్రీకృష్ణుని నల్ల వాడని రాధ హేళన చేయగా ఆమెను ఆటపట్టించడానికి సరదాగా రంగులు పూస్తూ గోపికలతో పాటు రంగుల పండుగ జరుపుకున్నట్లు పురాగాథల ద్వారా తెలుస్తుంది. మనలో ఉన్న చెడును దహనం చేసి నిర్మలమైన స్వచ్ఛమైన మనసుతో ఎదుటి వారికి ప్రేమను పంచడం వారితో సంతోషాలు పంచుకోవడం ఇందులోని పరమార్థం. హెూలీ పండుగకు సంబంధించి హాలుని గాథా సప్తశతిలో పాల్గుణ ఉత్సవం, మధనోత్సవం అని, దండి దశకుమార చరిత్రలో వసంతోత్సవం అనే పేర్లు దానికి సంబంధించిన వర్ణణ మనకు కనిపిస్తుంది..

**-కామదహనం..**
హెూలీ పండుగ ముందు రోజు రాత్రి అన్ని గ్రామాల్లోని రహదారుల వద్ద పిడకలు, కట్టెలు పేర్చి కాముడిని దహనం చేస్తారు. ఆ మరుసటి రోజు హెూలీ పండుగ జరుపుకొంటారు. గ్రామాల్లో ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుంచి మక్కలు, శనగలు, ఇతర ధాన్యాలు సేకరించి, కొత్త కుండలో వేసి ఉడకబెడుతారు. కామదహనం చుట్టూ వేస్తూ నీటిని పోస్తారు. మరుసటి రోజు కాముని బూడిదను ఇంటికి తీసుకెళ్తారు. ఇదో అనవాయితీ. హెూలీ పండుగ రోజు వదినా మరదళ్లు, బావా బామ్మరుదులు, వరుసైన వారు రంగులు చల్లుకుంటారు.

**-జాజిరి.. జాజిరా**
కామదహనాన్ని పురస్కరించుకుని జాజిరి.. జాజిరా.. అంటూ హెూలీ పాటలు పాడుతూ గ్రామాల్లో చిన్నారులు కోలలు ఆడుతూ వీధుల్లో తిరుగుతూ చందాలు తీసుకుంటారు. కామదహనం నాడు ఆ కోలలను ఒక్కచోట చేర్చి, మన్మథున్ని ప్రతిమను తయారు చేసి, కామదహనం చేస్తారు. మరుసటి రోజు హెూలీలె రంగ హెూలీ అంటూ మహిళలు చప్పట్లు కొడుతూ ఇండ్లు, వ్యాపార, వాణిజ్య సముదాయాలకు వెళ్లి చందాలు తీసుకుంటారు.

**-సహజ రంగులు ఆరోగ్యకరం..**
సహజ సిద్ధమైన వాటికి బదులుగా కెమికల్స్‌తో కూడిన రంగులతో పండుగ జరుపుకోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కెమికల్స్ కలిసిన రంగుల వాడకంతో చర్మం ఎర్రబడడం, దద్దుర్లు రావడం, తిమ్మిర్లతో పాటు కండ్లలో పడితే కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అందుకే జాగ్రత్తలు పాటించి హెూలీ పండుగను జరుపుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గతంలో మోదుగ, బంతి, కుసుమ పూల నుంచి పసుపు రంగు, గోరింటాకు నుంచి ఆకుపచ్చ రంగు, ఎర్రచందనం, జాప్రా మొక్కల నుంచి ఎరుపు రంగు, వాయిల్ ఆకుల నుంచి నలుపు రంగును తయారు చేసేవారు. వీటి ఆకులు, పూల రెక్కలు, విత్తనాలను వేడి నీటిలో బాగా ఉడక బెట్టడంతో తయారయ్యే రంగులు ఆరోగ్యానికి మంచివి. నిమ్మ, పసుపు, కుంకుమను వాడడంతో తయారయ్యే ఈ రంగులు వసంత రుతువు ప్రారంభంతో వాతావరణంలో కలిగే మార్పులను తట్టుకోగలిగే శక్తిని శరీరానికి అందిస్తాయని ఆయుర్వేద వైద్యులు సూచిస్తున్నారు.

**రసాయన రంగులతో జాగ్రత్త-నిడమానూరు వైద్యాధికారి డాక్టర్ రఫీ**
హెూలీకి వినియోగించే రసాయన రంగులతో చర్మవాధులు వచ్చే అవకాశం ఉంటుంది. గ్రీసు, ఆయిల్ వంటివి ఎట్టి పరిస్థితు ల్లోనూ వాడకూడదని నిడమానూరు వైద్యాధికారి డాక్టర్ రఫీ తెలిపారు . ఇలాంటి రంగులతో దురద, దద్దుర్లు ఇతరత్రా చర్మ వ్యాధులు వస్తాయి. రంగులు కళ్లల్లో పడితే నలవడం, రుద్దడం చేయకుడదు. చల్లని నీటితో శుభ్రం చేసి, అవసరమైతే నేత్ర వైద్యుడిని సంప్రదించాలి. ప్రకృతి సిద్ధంగా లభించే రంగులు వాడడంతోనే ఆరోగ్యానికి, పర్యావరణానికి మేలు జరుగుతుంది.

**-సంతోషాల పండుగ- ఐతగోని మధు గౌడ్, నాగార్జునసాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ**
హోలీ అంటే సంతోషాలు తీసుకొచ్చే పండుగ. ప్రతి ఏడాది పండుగకు రెండు రోజుల ముందే మా దోస్తులతో కలిసి మోదుగ పూలు తీసుకొచ్చి ఎండ బెట్టి వాటిని నీటిలో నాన బెడితే వచ్చే రంగు చల్లుకుంటాం. లేదంటే మామూలుగా దొరికే సహజ సిద్ధమైన రంగులను వాడుకుంటాం. అందరం కలిసి ఒకరిపై ఒకరం రంగులు పోసుకుంటూ ఆనందంగా గడుపుతాం.

## విద్యుత్ చోరీ కి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**డీపీ స్క్వాడ్ డీ ఈ స్వామి**

**హుజూర్ నగర్ మార్చి 13 (ప్రజా జ్యోతి)**
విద్యుత్ వినియోగదారులు విద్యుత్ చోరీకి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని డీపీ స్క్వాడ్ డి ఈ స్వామి అన్నారు. గురువారం డీపీ స్క్వాడ్ డీ.ఈ స్వామి సూర్యాపేట జిల్లా విజిలెన్స్ అధికారుల సంయుక్తంగా హుజూర్నగర్, గోపాలపురం గ్రామంలలో ఇటుక బట్టిలలో



వినియోగించే విద్యుత్ వినియోగంపై తనిఖీలు నిర్వహించి స్వామి మాట్లాడారు విద్యుత్ వినియోగంపై నిర్వహకులకు పలు సూచనలు చేశారు. విద్యుత్ చౌరికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది ఉపేందర్, కరెంట్ లైన్ ఇన్స్పెటర్ బ్రహ్మం, ఏల్ఏం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగను జరుపుకోవాలి : ఎస్సై చలికంటి నరేష్

**గరిడేపల్లి,మార్చి 13(ప్రజా జ్యోతి):**



మండల ప్రజలు శుక్రవారం జరుపుకునే హెూలీ పండుగను ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు. ప్రజలందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎవరిని ఇబ్బందులకు గురి చేయకుండా, ఇతరుల మనోభావాలు దెబ్బ తీయకుండా హెూలీ ని నిర్వహించుకోవాలన్నారు. యువకులు మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని, ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సంప్రదాయ రంగులను మాత్రమే వాడాలని కోరారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడిన, అసత్య ప్రచారం చేసిన, ఇతరులను పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేధించిన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని కోరారు.

## మహిళలు...మహారాణులు

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్**



**భూదాన్ పోచంపల్లి, మార్చి 13 (ప్రజాజ్యోతి)**
ఓవైపు ఇంటిని చక్కబెడుతూనే మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ అన్నారు. మండలంలోని పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని గురువారం రోజున ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్ జిల్లా ఉప ఆరోగ్య శాఖ అధికారి చౌటుప్పల్ డాక్టర్ యశోద విచ్చేసి కేకును కట్ చేసి ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న అన్ని విభాగాల మహిళలను సన్మానించారు. అలాగే మహిళల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీవాణి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పోతా రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్ చౌటుప్పల్ డివిజన్ వసంత సూపర్వైజర్లు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల డాక్టర్స్ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు చింతలపాటి శంబయ్య

**చింతలపాటి శంబయ్య మృతి బాధాకరం**

**కోదాడ టౌన్, మార్చి 13 (ప్రజా జ్యోతి):**



పబ్లిక్ క్లబ్ శాశ్వత సభ్యులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు చింతలపాటి శంబయ్య ఆదర్శప్రాయుడని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావులు అన్నారు. గురువారం పబ్లిక్ క్లబ్ ఆవరణలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గాయం పట్టాభి రెడ్డి, బొల్లు రాంబాబుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంతాప సభ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ కార్యవర్గం, పలువురు పట్టణ ప్రముఖులతో కలిసిఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చింతలపాటి శంబయ్య మృతి పబ్లిక్ క్లబ్ తో పాటు, సమాజానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గాయం పట్టాభిరెడ్డి, బొల్లు రాంబాబు, పాండురంగారావు, ఆర్ సీతారామయ్య, పార సీతయ్య, వేనేపల్లి సత్యనారాయణ, చింతలపాటి చంద్రశేఖర్, చింతలపాటి శ్రీనివాసరావు, సుంకర సత్యనారాయణ ఓరుగంటి సత్యనారాయణ, కే హరిబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, సుంకర నాగయ్య పారా వెంకటేశ్వర్లు, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, శంకర్, నాగేశ్వరరావు తోట రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

# బయోచార్ తయారీకి వినియోగించే యంత్ర పరికరాలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### పంట వ్యర్థాలతో తయారు చేస్తున్న బయోచార్ సంస్థ "తపోవనం బయోచార్" ఫాక్టరీ ని సందర్శన



**నల్గొండ మార్చి 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):** పంట వ్యర్థాలను వృధాగా పారేయకుండా దానితో జీవబోగ్గు (బయోచర్) ను ఉత్పత్తి చేసి తిరిగి పొలంలో వేసినట్లైతే కలిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, కట్టంగూరు మండలం, చెరువు అన్నారంలో పంట వ్యర్థాలతో తయారు చేస్తున్న బయోచార్ సంస్థ "తపోవనం బయోచార్" ఫాక్టరీ ని సందర్శించారు. బయోచార్ అనేది పంట వ్యర్థాలైన సహజ వనరుల ద్వారా వచ్చేది. దీని ద్వారా నాణ్యమైన పంటలు పండించడం లో, మట్టి నాణ్యత పెంచడంలో ఎంతగానో ఉపయోగకరమైన ఒక పదార్థం. దీనిని జీవబోగ్గు అని కూడా అంటారు. ఆక్సిజన్ లేకుండా పత్తి కట్టెను, వరి గడ్డిని, అలాగే ఇతర పంట వ్యర్థాలను వేడి చేసి కట్టెలో సేంద్రియ కర్బనం నిలువ చేయడం ద్వారా బయోచార్ అనేది తయారవుతుంది. నల్గొండ ప్రాంతంలోని పొలాలలో ప్రస్తుతం కర్బనం 0.3 శాతం కంటే ఎక్కువగా లేదు. దీనిని ఒక శాథానికి పెంచడం వల్ల వ్యవసాయంలో నాణ్యమైన, అధిక దిగుబడులు సాధ్యమవుతాయి. చాలామంది రైతులు ప్రత్యేకించి పత్తి రైతులు పంట కోసిన అనంతరం మిగిలిపోయిన పత్తి కట్టెలను అక్కడికక్కడే కాల్చి వేస్తున్నారు. దీనివల్ల వాయు కాలుష్యంతో పాటు, విలువైన సహజ వనరు వృధా అవుతుంది. ఇలా వృధా కాకుండా బయోచర్ సంస్థ వాటిని సేకరించి ప్రాసెసింగ్ ద్వారా బయోచార్ (జీవ బొగ్గు)గా మార్చి తిరిగి రైతులకు ఇవ్వడం జరుగుతుంది. దీనిని మట్టిలో వేస్తే మట్టిలోని లోపాలను పూరించేందుకు ఇది ఎంతగానో సహాయపడుతుంది. అంతేకాక నీటి నిల్వలను మెరుగుప రచడం, సాగునీటి వినియోగం తగ్గించడం, మొక్కల వేరు వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచి రోగాలను సైతం తగ్గిస్తుంది. అలాగే రసాయన ఎరువుల అవసరాన్ని కూడా తగ్గించి రైతులకు ఖర్చులను తగ్గిస్తుంది. ఒక వేళ పత్తి కట్టెను కాల్చినట్లైతే వాయు కాలుష్యం పెరగడమే కాకుండా, దీనివల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఒక ఔత్సాహిక పారిశ్రామిక వేత్త కట్టంగూర్ మండలం చెరువు అన్నారం శివారులో తపోవనం బయోచార్ పేరున ఫ్యాక్టరీ ని ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా రైతుల నుంచి పంట వ్యర్థాలను సేకరించి బయో చార్ గా మార్చి తిరిగి వారి పంట పొలాల్లో వేసుకునేందుకు ఉచితంగా ఈ సంస్థ అందజేస్తున్నది. పర్యావరణాన్ని కాపాడుతున్నందుకుగాను కాలుష్య నివారణకు తోడ్పాటు చేస్తున్నందుకు ఈ సంస్థకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సహకారం ఉంటుంది. ఈ విషయంపై అవగాహన కోసం జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా పరిశ్రమల అధికారి కోటేశ్వరరావు తోపాటు, కట్టంగూరు రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య లిమిటెడ్ స్థాపకులు, మాజీ శాసనసభ్యులు నరసింహారెడ్డిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వ్యవసాయ పంట పొలాల వ్యర్థాల సేకరణ, తదితర వివరాలన్నింటిని సంస్థ ప్రతినిధుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంపై రైతులకు అవగాహన కలిగించినట్లయితే పంట వ్యర్థాలను వృధా చేయకుండా బయోచార్ ద్వారా తిరిగి పంట పొలాలకు వినియోగించుకోవచ్చని, దీనిద్వారా కాలుష్య నివారణతో పాటు, భూమి నాణ్యత పెరిగి ఎక్కువ పంటలు, అధిక దిగుబడి రావడానికి అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున రైతుల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. పంట పొలాల వ్యర్థాల ద్వారా వచ్చే బయో చార్, పంట పొలాలపై వినియోగం, తదితర అంశాలను బయోచార్ తయారీకి వినియోగించే యంత్ర పరికరాలు అన్నింటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి,కట్టంగూర్ తహసిల్దార్ మధు, వ్యవసాయ అధికారులు, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఈనెల 21న బొడ్రాయి (శీతల మాత అమ్మవారి) ఏడవ వార్షికోత్సవం

### బొడ్రాయి వార్షికోత్సవాన్ని విజయవంతం చేయండి



**కోదాడ టౌన్, మార్చి 13 (ప్రజా జ్యోతి):** ఈనెల 21న కోదాడ నాబి శిలా బొడ్డు రాయి (శీతల మాతఅమ్మవారి) ఏడవ వార్షికోత్సవన్ని భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం బోడ్రాయి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తిధి ప్రకారంగా 21వ తారీఖున ఉదయం 4 గంటలకు బ్రహ్మ ముహూర్తాన అత్యంత వైభవంగా జరుపుటకు కమిటీ సభ్యులు నిర్ణయించినారు. ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ శీతల మాత అమ్మవారి కరుణాకటాక్షంతో కోదాడ పట్టణం అన్ని రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతుందని అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. ఈనెల 21న అత్యంత వైభవంగా జరిగే బొడ్రాయి 7వ వార్షికోత్సవంలో పట్టణ మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జలాభిషేకంలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాభి శిలా బొడ్రాయి పున ప్రతిష్ట కమిటీ, రైతు కమిటీ, ముత్యాలమ్మ కమిటీ, డోర్ టు డోర్ కమిటీ సభ్యులు ఆవుల రామారావు, పైడిమర్రి వెంకటనారాయణ, సట్టు నాగేశ్వరరావు, గంధం రంగయ్య, వేముల రాముడు, గంధం పాండు, చింతల లింగయ్య, సుంకరి నాగయ్య, తోట శీను, కోట వెంకటేశ్వరరావు, పందిరి సత్యనారాయణ, సన్నీరు వెంకయ్య, గంధం యాదగిరి, బండ్ల దాసు, కృష్ణమూర్తి, చలిగంటి రాజారావు, శ్రీను, వెంకటనారాయణ, కొండయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు :శాసన సభ్యులు బాలు నాయక్.



**దేవరకొండ, మార్చి 13(ప్రజా జ్యోతి )** పచ్చటి పొలాలకు, అందమైన జీవనానికి ప్రతీక అయిన హెూళీ పండుగను దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ హృదయపూర్వక హెూళీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రంగుల పండుగ మన జీవితాల్లో ఆనందాన్ని, ఐక్యతను, ప్రేమను నింపాలని కోరుకుంటున్నాను అన్నారు. సత్సంగతి, శుభాభివృద్ధి మరియు సంతోషంతో మీరు... మీ లక్ష్యాలతో మరొక మెట్టు ఉన్నతంగా ఎదగాలని ఆశిస్తున్నాను అన్నారు. సంక్షేమం, అభివృద్ధి మరియు ప్రజాసేవకు నిత్యం అంకితమై ఉన్న నాకు, మీ అందరి మద్దతు, ఆశీస్సులు ఎప్పుడూ అందించాలని ఆకాంక్షించారు..

## కవయిత్రి మొల్లమాంబ జీవితం ఎందరికో ఆదర్శం



**కోదాడ టౌన్ ,మార్చి 13 (ప్రజా జ్యోతి):** కవయిత్రి మొల్లమాంబ జీవితం ఎందరికో ఆదర్శమని మొల్లమాంబ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి రామారావు అన్నారు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో రంగా థియేటర్ చౌరస్తాలో మొల్లమాంబ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మామిడి రామారావు మాట్లాడుతూ... పదిహేనోవ శతాబ్దంలోనే రామాయణాన్ని తెలుగు అనువాదం చేసిన మొదటి మహిళ మొల్లమాంబ అని గుర్తుచేశారు. మొల్లమాంబ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్నిరంగాల్లో ముందుకు రానివ్వలని కోరారు. కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో త్వరలోనే మొల్లమాంబ విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సలిగంటి రామారావు, లక్ష్మణ్ రావు సలిగంటి మురళి, దామోదర్,ప్రసాద్,వెంకట్,సూర్యనారాయణ, రంగా, నాగరాజు,పాపారావు, లక్ష్మీనారాయణ,దొరబాబు పాల్గొన్నారు.

# యువకుడి అదృశ్యం

**మిర్యాలగూడ, మార్చి 13,( ప్రజాజ్యోతి ):**



బయటకు వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన యువకుడు ఐదు రోజులైనా ఇంటికి చేరక పోవడం తో గురువారం రూరల్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల మండలం తెట్టకుంట గ్రామానికి చెందిన బుర్రి వినయ్ భార్య టీనారాణి తో కలిసి మిర్యాలగూడ మండలం కిష్టాపురం లో తాత్కాలికం గా నివాసం ఉంటున్నారు. కాగా ఈ నెల 9వ తేదీ న మధ్యాహ్న సమయంలో బయటికి వెళ్లి వస్తానని భార్యతో చెప్పి వెళ్లిన వినయ్ తిరిగి ఇంటికి చేరుకోలేదన్నారు. అతని సొంత ఊరు తేట్టేకుంటలో విచారించిన అక్కడికి కూడా వెళ్లకపోవడంతో పాటు, అతని వద్ద గల సెల్ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో మిర్యాల గూడ చుట్టుపక్కల గ్రామా లలో, బంధువుల ఇళ్లలో వెతికినా అతని జాడ తెలియలేదన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపా రు. అదృశ్యమైన వినయ్ ఎత్తు అయిదు అడుగుల 4 అంగుళాలు, చామన చాయ రంగులో ఉంటాడ ని ఆచూకీ తెలిసినవారు మిర్యాలగూడ రూరల్ సిఐ పీఎన్ డి ప్రసాద్ 87126715151, ఎస్సై 8712670189 నెంబర్లకు గానీ,రూరల్ పోలీస్ స్టేషన్లో గానీ సమాచారం ఇవ్వాల ని కోరారు.

## ఘనంగా వెలిమినేడు ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

**చిట్యాల మార్చి 13(ప్రజా జ్యోతి)**



విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని ఎంఈఓ పానుగోతు సైదా నాయక్ అన్నారు. చిట్యాల మండలము వెలిమినేడు గ్రామంలో పీఎంశ్రీ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు తోడ్పడుతాయని తెలియజేశారు. విద్యార్థులు చే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరూ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాస్,గుండ్రంపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విజయలక్ష్మి,ఎన్ వనజ,ఎం చంద్రకళ,వాలంటరీలు జ్యోతి, రజిత,శిరీష,నాగలక్ష్మి,ఏ ఏపీసీ చైర్మన్ మేడి ఎల్లమ్మ,అరురి శీను, అంతటి నరసింహ,జింకల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి ఆధ్వర్యంలో 2 వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**కోదాడ టౌన్, మార్చి 13 (ప్రజా జ్యోతి):**
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్ట రూపం దాల్చే వరకు తెలంగాణలో గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 ఉద్యోగ ఫలితాలను నియమాకాలను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కోదాడ నియోజకవర్గ కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ, ఎం ఆర్ పి ఎస్ కోదాడ మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావు మాదిగ గార్ల ఆధ్వర్యంలో 13-03-25 నాడు 2 వ రోజు చేపట్టిన నిరసన దీక్ష కార్యక్రమంలో జల్లా జనార్ధన్ రావు బిజెపి రాష్ట్ర నాయకులు బిజెపి దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వంగాల పిచ్చయ్య దీక్షకు మద్దతు మరియు సంఘీభావాన్ని ప్రకటించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేస్తామని చెబుతూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టం చేయకుండా కాలయాపన చేస్తూ గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఉద్యోగ ఫలితాలను నియమాకాలను విడుదల చేస్తూ మాదిగ మాదిగ ఉపకులాలకు తీరని అన్యాయం చేస్తున్నాడని తెలిపారు స్వార్ధపర వర్గీకరణ వ్యతిరేక శక్తులకు రాష్ట్ర ప్రభుత్వం తలవొగ్గి వర్గీకరణ వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు దానికి ప్రభుత్వం మాదిగల చేతుల్లో తగిన రాజకీయ మూల్యం తప్పదని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో వర్గీకరణ ప్రక్రియను శాస్త్రీయంగా న్యాయబద్ధంగా అన్ని ఉపకులాలకు సామాజిక న్యాయం జరిగే విధంగా చట్టం చేయాలని తెలుపుతూ అప్పటిదాకా ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేపట్టారాదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ ఉస్మానియా యూనివర్సిటీలో



ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు శాంతియుత పద్ధతిలో దీక్షలు చేస్తున్న సందర్భంగా పోలీసులు చేత విద్యార్థి నాయకులను దౌర్జన్యంగా అరెస్టు చేయించి దీక్షను భగ్నం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ భవిష్యత్తులో రేవంత్ రెడ్డి సర్కార్ తగిన రాజకీయ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తున్నాం ఈ దీక్షలో కూర్చున్న వారు ఎం.ఎస్.పి జిల్లా అధికార ప్రతిదీ ఏపూరి రాజు మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు మాదిగ, ఎం ఆర్ పి ఎస్ కోదాడ మండల అధ్యక్షుడు పెడమర్తి చిన్న వెంకట్రావు మాదిగ, ఎం ఆర్ పి ఎస్ అనంతగిరి మండల అధ్యక్షులు కొండపల్లి సూర్యప్రకాష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా సహాయ కార్యదర్శి కొండపల్లి జాను మాదిగ, ఎం ఎస్ పి అనంతగిరి మండల నాయకులు ఆకారం ఆకారపు కొండలు మాదిగ, ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి పట్టణ నాయకులు గురునాథం, ఏపూరి శ్రీను, కుడుముల చింటూ, ఏపూరి రమేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్యాన్ని కాపాడండి

## - అప్పులు చేసి చికిత్స పొందుతున్నారు - డిప్యూటీ సియంతో టీయూడబ్ల్యూజే



**చౌటుప్పల్,మార్చి 13( ప్రజా జ్యోతి )**
సానుకూలంగా స్పందించినలి భట్టి గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుకాక పోవడంతో, అప్పులు చేసి చికిత్స పొందే పరిస్థితి నెలకొందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందే ఆర్థిక స్తోమత లేక ఇప్పటికే పలువురు జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం వాపోయింది. గురువారం నాడు అసెంబ్లీ లాబిలో ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం కలిసి జర్నలిస్టుల ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళింది. గత ప్రభుత్వం 2015లో ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు అందించిన హెల్త్ కార్డులు కొంతకాలం ఎంతో ప్రయోజనం చేకూర్చాయని, గడిచిన ఐదేళ్లుగా ఆసుపత్రుల్లో అవి చెల్లకపోవడంతో, అనారోగ్యలకు గురవుతున్న జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పడరాని తిప్పలు పడుతున్నట్లు విరాహత్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని సమర్థవంతంగా అమలుచేస్తామని గత అసెంబ్లీ ఎన్నికల మెనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో సంతోషపడ్డారాని ఆయన గుర్తుచేసారు. అయితే ఇంకా అది అమలుకాక పోవడంతో జర్నలిస్టులు నిరాశ చెందుతున్నట్లు ఆయన తెలిపారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని అమలు పరిచి, జర్నలిస్టుల అకాల మరణాలను ఆపేందుకు చర్యలు చేపట్టాలని విరాహత్ అలీ కోరారు. అలాగే రాష్ట్రంలో జర్నలిస్టులు తమ విధులను సజావుగా నిర్వహించేందుకు, సంఘ వ్యతిరేక శక్తుల నుంచి వారికి రక్షణ కల్పించేందుకు, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవోలు తెచ్చి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, రాష్ట్ర విభజన తర్వాత ఆ కమిటీలు నిర్వీర్యమై పోయినట్లు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వేజ్ బోర్డు సిఫార్సుల అమలును పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్ వేల్ఫేర్ ఫండ్ కమిటీ, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీతో పాటు ఇతర కమిటీలను పునరుద్దరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వినతి పత్రాన్ని అందించారు. టీయూడబ్ల్యూజే వినతిపై డిప్యూటీ సియం భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందన్నారు. యూనియన్ ప్రతినిధి బృందంతో త్వరలో సమావేశమై సమస్యలపై కులంకుశంగా చర్చిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. డిప్యూటీ సియంను కలిసిన ప్రతినిధి బృందంలో టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు, జర్నలిస్ట్ హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు రజనీకాంత్ తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఆర్ఓ వాటర్ ప్లాంట్ ప్రారంభం

## - హర్షం వ్యక్తం చేసిన కొయ్యలగూడెం ప్రజలు



**చౌటుప్పల్, మార్చి 13 ( ప్రజాజ్యోతి)**
కొయ్యలగూడెం గ్రామంలో గురువారం ఆర్ ఓ వాటర్ ప్లాంట్‌ను పంచాయతీ కార్యదర్శి మారం జలందర్ రెడ్డి, ఎస్వి ల్యాబ్ యాజమాన్యంతో కలిసి ప్రారంభించారు.కొయ్యలగూడెం గ్రామంలో తాగునీటి సమస్య ఉండటంతో ప్రజలు పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్య ను కొయ్యలగూడెం రెవిన్యూ పరిధిలో ఉన్న ఎస్వి ల్యాబ్ యాజమాన్యం దృష్టి కి పంచాయతీ కార్యదర్శి తీసుకెళ్లారు. దీనితో సీఎస్ఆర్ నిధులతో ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు ఎస్ వి ల్యాబ్ యాజమాన్యం ముందుకు వచ్చారు. కొయ్యలగూడెం గ్రామపంచాయతీ మరియు ఎస్వి ల్యాబ్ సీఎస్ఆర్ నిధులతో ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేశారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా ఎస్వి ల్యాబ్ యాజమాన్యం ముందుకు వచ్చి ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెన్ రెడ్డి రాజు, పబ్బు రాజు గౌడ్, ఆకుల ఇంద్ర సేన రెడ్డి, సూర్వి నర్సింహ గౌడ్, ఎర్రగుంట వెంకటేష్, మాచర్ల సంతోష్ కుమార్, గడ్డం అశోక్, జెల్ల ఈశ్వారమ్మ వెంకటేష్, కైరంకొండ అశోక్,కొలను మధు, గుర్రం మోహన్ రెడ్డి, గుర్రం సత్తి రెడ్డి,ఎర్రగుంట సర్వయ్య, గుర్రం రాఘవేంద్ర పాల్గొన్నారు.

# వడదెబ్బకు ఉపాధి కూలీ నర్సమ్మ మృతి

**రాజాపేట, మార్చి 13 (ప్రజా జ్యోతి)**


రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన ఉపాధి కూలీ బొల్లారం నర్సమ్మ (55) గురువారం సాయంత్రం మృతి చెందారు. ఎప్పటిలాగే భర్త ఎల్లయ్య నరసమ్మలు ఉపాధి కూలీ పని చేసేందుకు వెళ్లి ఇంటికి వచ్చిన నర్సమ్మ మంచినీళ్లు తాగి కుప్పకూలిపోయింది. ఆపస్మారక స్థితికి చేరుకున్న నరసమ్మను హుటా హుటిన రాజపేట ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని సదరు డాక్టర్ సూచనల మేరకు రాజపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే నరసమ్మ మృతి చెందింది. నరసమ్మ ఎల్లయ్యల కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలుండగా దళిత కుటుంబానికి చెందిన వారు పేదరికంలో కొట్టుమిట్టాడుతూ పూర్తిగా కూలి పైనే ఆధారపడి జీవిస్తున్నారు. ప్రభుత్వం ఆ కుటుంబానికి తక్షణమే సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలు

**మల్లేపల్లి,మార్చి 13, ( ప్రజాజ్యోతి):**


కొండమల్లేపల్లి చౌరస్తాలో ప్రముఖ కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ గారి జయంతి వేడుకను కుమ్మరి శాలివాహన సంఘం దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు తోటపల్లి కిరణ్, కుమ్మరి శాలివాహన సంఘం కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము గార్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కవయిత్రి మొల్ల గారి చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొల్ల కుమ్మరి కులంలో ఆంధ్రప్రదేశ్ లోని కడప జిల్లాలో గోపవరం అనే గ్రామంలో కేసన శెట్టి కుటుంబంలో జన్మించిందని అన్నారు. తల్లి చిన్నతనంలోనే తల్లి చనిపోవడంతో తండ్రీ కేసన సంరక్షణలో ఆమె పెరిగింది అన్నారు. తండ్రి శివ భక్తుడు కావడంతో ఆమె చిన్నతనం నుండి దైవానుగ్రహంతో ముందుకెళ్లిందని ,తనకు శాస్త్రీయ విద్యతో కాకుండా భగవద్దత్తమైన వర ప్రసాదం వల్లనే కవిత్వంలో రాణించిందన్నారు. సంస్కృతంలో వాల్మీకి రచించిన రామాయణాన్ని తెలుగులో సరళమైన భాషలో రాసిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. అప్పటినుండి మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమన్ రెడ్డి , మాజీ సర్పంచ్ మాడుగుల యాదగిరి, బొడ్డుపల్లి సైదులు, ఎలిమినేటి సాయి, బొడ్డుపల్లి ఎల్లయ్య, బొడ్డుపల్లి మల్లయ్య, తోటపల్లి వెంకటయ్య, బొడ్డుపల్లి యాదగిరి, తోటపల్లి కలమ్మ, బొడ్డుపల్లి ధనమ్మ, తోటపల్లి శ్రీను ,బొడ్డుపల్లి రమేష్ గణపురం రాంబాబు, తోటపల్లి శ్రీనివాస్, బత్తుల జంగయ్య, బొడ్డుపల్లి బాలకృష్ణ, బొడ్డుపల్లి నిరంజన్, గణేష్ ,బొడ్డుపల్లి నరేష్, నాగేష్ ,వెంకటేష్, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకై సీసీ కెమెరాలు ఏర్పాటు

## - ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం

## - ఏసిపి పి. మధుసూదన్ రెడ్డి



**చౌటుప్పల్, మార్చి 13 ( ప్రజా జ్యోతి):** ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, నిందితుల ను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఉపయోగప డుతాయన్ని చౌటుప్పల్ ఏసిపి పి. మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం దేవలమ్మ నాగారం శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం లో నోషి ల్యాబ్ సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఏసీపీ మధుసూదన్ రెడ్డి సీఐ మన్మధ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క సిసి కెమెరా వంద మందితో సమానం అన్నారు. సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగప డతాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, దేవాలయాలు, బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చన్నారు . సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమం నోషి ల్యాబ్ మెయింటెనెన్స్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి,శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయం కమిటీ అధ్యక్షుడు దాచేపల్లి మనోహర్ గుప్త, బొమ్మ రాములు, దోనూరి వెంకట్ రాంరెడ్డి, బొమ్మ మల్లేష్, రాసాల జంగయ్య,కారోబార్ చింత కింది రమేష్ అర్చకులు భోగ మదవులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వపరి పాలన దినోత్సవం




**పెన్ పహడ్, మార్చి 13 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని సింగారెడ్డి పాలెం ప్రాథమిక పాఠశాల లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చిన్నారులు జిల్లా కలెక్టర్ గా ముడావత్ సాయి దీపక్, జిల్లా విద్యాశాఖాధికారి షేక్ జాస్మిన్,మండల విద్యాధికారి గా మేదరి నాని, సర్పంచ్ గోలి వేదిక్ ప్రధానోపాధ్యాయురాలుగా గరిడేపల్లి స్రవంతి, ఉపాధ్యాయులు గా విక్కీ మోహిత్,శ్రీవల్లి, రిశ్విత, జయశ్రీ, లాస్య, రిహా,అభిషేక్ వైష్ణవి, భార్గవ్,సాహితి,హన్సి, సింధు, ఫోజియా,సహస్ర తదితరులు పాత్రలు వ్యవహరించారు. కలెక్టర్ కి స్వాగతం పలకడానికి తండ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండ మల్లారెడ్డి పాల్గొని పిల్లలకు వివిధ రకాల పాత్రలు వాటి ప్రభావం పిల్లలపై ఏ విధముఉంటుందో తెలిపి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులుబి. నరేందర్,ఉపాధ్యాయులు నల్ల శ్రీనివాసులు, పబ్బతి సరిత, చెట్టి పల్లి ప్రమీల, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుల కోసం... రామాయణం రాసిన మొల్ల జీవితం స్ఫూర్తిదాయకం

## -మొల్ల స్ఫూర్తితో మహిళా రచయితలు ఎదగాలి

## - మొల్ల విగ్రహావిష్కరణ లో ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, మార్చి 13,( ప్రజాజ్యోతి ):** సామాన్యులకు అర్థమయ్యే సరళమైన తెలుగు భాషలో రామాయణాన్ని రాసిన తొలి మహిళా కవయిత్రి ఆతుకూరి ( కుమ్మరి ) మొల్లమాంబ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). మొల్లమాంబ జయంతిని పురస్కరించు కొని గురువారం పట్టణం లోని సాగర్ రోడ్ లో కుమ్మరి సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యం నుండి రామ భక్తి పరాయణురాలైన మొల్ల 25 వేల శ్లోకాలు,ఏడు ఖండాలతో ఉన్న సంస్కృత రామాయణం ను తెలుగులో అనువదించేందుకు చిన్ననాటి నుండి సంకల్పించిందన్నారు. 8 ఖండాలతో 871 శ్లోకాలతో సరళమైన తెలుగులో సామాన్యులకు అర్థమయ్యే రీతిలో రామాయణాన్ని అనువదించిన మొల్లమాంబ ఆదర్శనీయు రాలన్నారు. ఆమె రచనలు మొల్ల రామాయణం గా నేటికీ సామాన్యుల నోటిలో కీర్తించబడటం గర్వనీయ మన్నారు. ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆధునిక మహిళలు కవయిత్రులుగా, రచయిత్రులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహారెడ్డి, మాజీ మున్సిప ల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ధనావత్ చిట్టి బాబు నాయక్, కుమ్మరి సంఘం పట్టణ అధ్యక్షుడు జమ్మిశెట్టి వేణుగోపాల్, సభ్యులు కామిశెట్టి శ్రీనివాస్, రామకృష్ణ, భాస్కర్, చలి కంటి రాములు, బాలకృష్ణ పోలేపల్లి శేఖర్, అయ్యన్న దమ్మాలపాటి పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

# రేపటి(మార్చి 15)నుండి ఒంటిపూట బడులు

## ఆదేశాలు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

**నిడమానూరు,మార్చి 13(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో శనివారం(మార్చి 15) నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఒంటిపూట తరగతులు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నిడమనూరు ఎంఈవో లావూరి వెంకన్న తెలిపారు. మార్చి 15 నుంచి ఏప్రిల్ 24 వరకు ఒంటి పూట తరగతులు కొనసాగుతాయని నిడమనూరు మండల విద్యాశాఖ అధికారి లావూరి వెంకన్న నాయక్ పేర్కొంటున్నారు. ఈసందర్భంగా నిడమనూరు మండల విద్యాశాఖ అధికారి లావూరి వెంకన్న మాట్లాడుతూ శనివారం ఉదయం 8 నుంచి 12.30గంటల వరకు తరగతులు నిర్వహించాలని సూచించారు. ఆ తర్వాత విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలని విద్యాశాఖాధికారి ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా పది విద్యార్థులకు వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయని తెలిపారు . మధ్యాహ్నం ఒంటి గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించాలని పేర్కొన్నారు. . తప్పనిసరిగా ఆదేశాలను అమలు చేయడంతో పాటు పర్యవేక్షించాలని ఆదేశించారు.

# మిర్యాలగూడలో "టెన్త్" పరీక్షలకు 12 కేంద్రాలు ఏర్పాటు

**పరీక్షకు హాజరుకానున్న 2750 మంది విద్యార్థులు**

**పోలీస్ స్టేషన్ కు చేరిన ప్రశ్న పత్రాలు**



**మిర్యాలగూడ,మార్చి 13, (ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 21 నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలు నాయక్, కస్టోడియన్ గుడిపాటి కోటయ్య లు తెలిపారు. పది పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయన్నారు. అన్ని కేంద్రాలలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించడం జరుగుతుం దన్నారు. పకడ్బందీ ఏర్పాటుల నడుమ సీసీ కెమెరాలు నిఘాలో పరీక్షలు జరుగుతాయని వారు తెలిపారు. మిర్యాల గూడ పట్టణంలోని 12 పరీక్ష కేంద్రాలలో 2750 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని వివరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 200 మంది విద్యార్థులు, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు, సెంట్ మేరీ హైస్కూల్లో 240 మంది విద్యార్థులు, భారత్ హైస్కూల్లో 150 మంది విద్యార్థులు, హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల చైతన్య హైస్కూల్లో 200 మంది విద్యార్థులు, బకల్ వాడి హైస్కూల్లో 200 మంది విద్యార్థులు, ఎస్.పి.ఆర్ స్కూల్లో 280 మంది విద్యార్థులు, కాకతీయ స్కూల్లో 240 మంది విద్యార్థులు, కృష్ణవేణి స్కూల్లో 240 మంది విద్యార్థులు, అభ్యాస్ టెక్నో హైస్కూల్లో 280 మంది విద్యార్థులు, కృష్ణ కాలనీ శ్రీ చైతన్య స్కూల్లో 280 మంది విద్యార్థులు, శివాని హైస్కూల్లో 240 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాను న్నారని వారు తెలిపారు.

**పోలీస్ స్టేషన్ కు చేరిన 10వ తరగతి ప్రశ్నాపత్రాలు :-**

ఈనెల 21వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి ప్రశ్నాపత్రాలు గురువారం మిర్యాలగూడ టౌన్ టు పోలీస్ స్టేషన్ లో మండల విద్యాధికారిబాలునాయక్, పేపర్ కస్టోడియన్లు గుడిపాటి కోటయ్య, కందిమల్ల వెంకటరెడ్డి ల ఆధ్వర్యంలో సి ఎస్ డి వో ల సమక్షంలో డిపాజిట్ చేసి లాకప్ కు సీల్ చేయడం జరిగింది.

# కవయిత్రి మొల్లమాంబ అందరికీ స్ఫూర్తి వందల ఏళ్ల క్రితమే మొల్ల రామాయణం రాసింది

### -కుమ్మరులు రాజకీయంగా ఎదగాలి -మొల్లమాంబ జయంతి లో పలువురి పిలుపు



**సంస్థాన్ నారాయణపురం,మార్చి 13, (ప్రజాజ్యోతి) :** కవయిత్రి కుమ్మరి మొల్లమాంబ ఎందరికో స్ఫూర్తినిచ్చిందని కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు అంజయ్య అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం కవయిత్రి మొల్లమాంబ 585 వ జన్మదిన వేడుకలు స్థానిక కుమ్మరి సంఘం అధ్యక్షుడు చిలువేరు నరసింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కవయిత్రి మల్లమాంబ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘం అధ్యక్షుడు చిలువేరు నరసింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చిలువేరు అంజయ్య మాట్లాడుతూ మహిళలపై అణిచివేత ఉన్న కాలంలోనే మొల్లమాంబ చదువుకోవడమే కాక సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని తెలుగులో కి అనువదించిందన్నారు. ఎన్నో కష్టనష్టాలకు వచ్చి అందరినీ ఎదిరించి సమాజంలో మార్పు తెచ్చిందని వివరించారు. మొల్లమాంబ జన్మదిన ఉత్సవాలకు కుమ్మరులంతా విరివిగా హాజరు కావాలని కోరారు. అంగన్వాడి టీచర్ సిలివేరు అరుణ మాట్లాడుతూ కవయిత్రి మొల్లమాంబ ను ఆదర్శంగా తీసుకొని మహిళలంతా చదువుకొని సమాజంలో మార్పు తేవాలన్నారు. ఇప్పటికే గ్రామంలో పలువురు మహిళలు వివిధ రకాల ఉద్యోగాలు చేస్తూ ప్రజలకు సేవ చేస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినా రాజకీయంగా కుమ్మర్లంతా వెనుకబడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మొల్లమాంబను స్ఫూర్తిగా తీసుకొని కుమ్మర్లంతా రాజకీయంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి చిలివేరు వెంకటేశం, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, కాంగ్రెస్ నాయకులు మందుగుల బాలకృష్ణ, అక్బర్ అలీ, కుమ్మర సంఘం మాజీ అధ్యక్షులు సిలివేరు వీరేశం, చిలివేరు అంజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య, అంగన్వాడి టీచర్ చిలువేరు సునీత, ఆశ కార్యకర్త సరిత, సంఘం నాయకులు తెలంగాణ బిక్షం, చిలివేరు బిక్షపతి, చిలువేరు సంజీవ, చిలువేరు సైదులు, చిలువేరు సాయి బాబా, బొడ్డుపల్లి శేఖర్, బొడ్డుపల్లి లోకనాథం, చిలువేరు శంకర్, శంకరయ్య, బొడ్డుపల్లి కృష్ణ, చిలువేరు రాజు, వెంకులు, బిక్షమయ్య, సత్తయ్య, శ్రీనివాస్, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వైఫల్యాలను ప్రశ్నిస్తే సభ నుండి సస్పెండ్ చేస్తారా

### -ప్రశ్నించే గొంతులను నొక్కి వేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే

### -మాజీ జెడ్పిటిసి,కొప్పుల సైదిరెడ్డి



**హుజూర్ నగర్ మార్చి 13 (ప్రజా జ్యోతి):** అసెంబ్లీ సాక్షిగా కాంగ్రెస్ పాలన వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల పక్షాన గొంతు ఎత్తి మాట్లాడిన మాజీ మంత్రి సూర్యపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ని సభ నుండి సస్పెండ్ చేయడం ప్రభుత్వ అసమర్థతకు చేతగానితనానికి నిదర్శనమని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి మండిపడ్డారు. గురువారం జగదీష్ రెడ్డి సస్పెండ్ ను ఖండిస్తూ గోపాలపురం గ్రామంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాజీ జెడ్పిటిసి మాట్లాడారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్పీకర్ ని అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సభలో ప్రజా సమస్యలపై గాని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై గాని మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ప్రశ్నించే గొంతులను నొక్కి వేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అన్నారు రాష్ట్రంలో ఎక్కడికక్కడ పంటలు ఎండిపోయి రైతాంగం ఆందోళనలో ఉండి ఇప్పటికే 480 మంది పైచిలుకు రైతులు ఆత్మహత్య చేసుకుంటే రైతులకు ఉపశమనం కల్పించే భరోసా ఇచ్చే మాటలను ప్రభుత్వ పెద్దలు మాట్లాడకపోగా రైతుల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ శాసనసభ్యులను సస్పెండ్ చేయడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏకపక్షంగా తీసుకున్న జగదీష్ రెడ్డి సస్పెన్షన్ కు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చికూరి రాజారావు సీతారాంపురం మాజీ సర్పంచ్ అద్దంకి సైదేశ్వరరావు గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ హుస్సేన్ మండల యూత్ అధ్యక్షులు వీరమల్ల సుందరయ్య ఉపేందర్ సైదులు పొదిలి ఏడుకొండలు తెప్పని మట్టపల్లి సాయి తదితరులు పాల్గొన్నారు.

# సంతోషకర వాతావరణంలో హెూళి పండగ జరుపుకోవాలి

- సంప్రదాయ రంగులు ఉపయోగం ఆరోగ్యకరం
- ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు
- మహిళల పట్ల మర్యాదగా ఉండాలి

పెన్ పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ




**పెన్ పహాడ్, మార్చ్ 13(ప్రజా జ్యోతి):** హెూళీ పండుగ సందర్భంగా పెన్ పహాడ్ ఎస్సై కాస్తల గోపికృష్ణ ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు. తెలియజేశారు. పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దు, సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని ఎస్సై తెలిపినారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలి, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి అన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దు అని కోరినారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు. ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లవద్దు అన్నారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఆయన అన్నారు.

# మోడల్ స్కూల్ లో ఘనంగా "ఏక్ బారత్ శేష్ట్ బారత్" వేడుకలు




**పెన్ పహాడ్, మర్చి 13(ప్రజా జ్యోతి):**
తెలంగాణ మోడల్ స్కూల్ అనాజిపురం నందు "ఏక్ భారత్ శేష్ట్ భారత్" వేడుకలు జరిగినవి. ఈ కార్యక్రమంలో హర్యానా రాష్ట్రానికి సంబంధించిన వివిధ సాంస్కృతిక కళారూపాలను, హర్యాణి భాష, నృత్యాలు, పంటలు,వంటలు, పర్యాటక ప్రదేశాలు మరియు వారి యొక్క జీవన విధానం విద్యార్థులు ఎగ్జిబిషన్ ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోడి లింగయ్య, వైస్ ప్రిన్సిపాల్ గురుచరణ్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం హెూళి వేడుకలు నిర్వహించారు.

# ప్రభుత్వాన్ని నిలదీస్తే సస్పెండ్ చేయటం అన్యాయం

## - బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్



**మిర్యాలగూడ, మార్చి 13,( ప్రజాజ్యోతి ):** మాయమాటలతో ప్రజలను మోసం చేసి రాజ్యమేలుతున్న కాంగ్రెస్ సర్కారు ను ప్రజల పక్షాన ప్రశ్నించే నాయకుడు జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ చేయడం అన్యాయమ న్నారు బి ఆర్ ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్. గురువారం పట్టణంలోని స్థానిక బి ఆర్ఎస్ పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడు తూ రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ హామీలపై అడిగితే చట్టం, అధికారం మా చేతిలో ఉంది అని చెప్పి మాజీ మంత్రి , సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంకు రాష్ట్రవ్యాప్తం గా ప్రజలు బుద్ధి చెప్తార న్నారు. రైతుల పంటలకు సాగునీరు ఇవ్వలేని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని,తక్షణమే రైతుల ను కాపాడల న్నారు. జగదీష్ రెడ్డి సస్పెండ్ ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సచిన్, జానకిరామ్ రెడ్డి,రాంబాబు నాయక్,గుర్రాల శ్రీకాంత్, అంజి యాదవ్,శ్రీధర్, అజయ్,విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# మురికి కుంపగా కాలనీలు...



**భూదాన్ పోచంపల్లి, మార్చి 13 (ప్రజాజ్యోతి):** మురికి నీటితో నిండిన కాలనీలను పట్టించుకోని వెంటనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని సిపిఎం సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ అన్నారు. గురువారం రోజున మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 5, 6 వార్డులను సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగునీరు మొత్తం రోడ్డు మీదకు వచ్చి 5,6 వార్డు చెరువును సైతం తలపిస్తున్న పరిస్థితి ఉందని అక్కడ విపరీతమైన దుర్వాసన వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టి మురుగునీరు రోడ్డుమీదికి రాకుండా తగు చర్యలు తీసుకొని కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి పున్నమోని కృష్ణ నాయకులు వారాల మల్లారెడ్డి కృష్ణ అనసూయ శ్రీరాములు కిష్టయ్య వీర భాను కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**హాలియా,మార్చి13(ప్రజా జ్యోతి):** అసెంబ్లీ సమావేశాల్లో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం హాలియా బస్టాండ్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును ప్రతిపక్ష పార్టీలకు ఇవ్వడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి పట్టణ కార్యదర్శి దోరేపల్లి వెంకటేశ్వర్లు,మాజీ కోఆప్షన్ సభ్యులు చాపల సైదులు,రావుల లింగయ్య,బందిలి పెద్ద సైదులు, యూత్ అధ్యక్షుడు నాదెండ్ల వెంకటేశ్వర్లు,అంజద్ ఖాన్, దుండిగల శ్రీను,చిన్న, పోతులశంకర్,కోటి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది

## -కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**నడిగూడెం, మార్చి 13 ,ప్రజా జ్యోతి:** నడిగూడెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు పందిటి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో గల మక్కా మసీదు లో ముస్లింలకు ఇచ్చిన ఇఫ్తార్ విందులో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడారు. ముస్లింలకు ఎంతో పవిత్రమైనది ఈ రంజాన్ మాంసమని నెల రోజులపాటు కఠోర దీక్షలతో నియమాలు పాటించడం దైవ భక్తికి నిదర్శనమని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందులో స్వయంగా పాల్గొని ఇఫ్తార్ విందును అందించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, అఫ్జల్, ఖలీల్ అహ్మద్, మౌలానా, జలీల్, బోనగిరి ఉపేందర్, దున్న ప్రవీణ్, మేకల వీరబాబు, గుండు శ్రీను, బుడే, ముస్లిం సోదరులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ధ్వజారోహణం



**భూదాన్ పోచంపల్లి, మార్చి 13 (ప్రజాజ్యోతి):** పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం నాడు శాస్త్రోక్తంగా ధ్వజారోహణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి గరుడముద్ద సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అంకం వినోద్ ధర్మకర్తలు మోటె మహేష్, కుసుమ వెంకటేశం, చేరాల సుధీర్ కుమార్, గోశిక శివకుమార్, వేశాల మురళి, జినుకల కుమార్, కూరపాటి బాబు, మూషం శ్రీను, సకినాల నాగయ్య, చెరుకు శ్రీకాంత్ గౌడ్, గుణిగంటి సుభాష్ గౌడ్, బోడ సత్యనారాయణ, పెద్దల ముత్యాలు, చేరాల శ్రీకాంత్, సైదుగాని రాములు, కోట మహేందర్ రెడ్డి, బత్తుల బాలాజీ, చేరాల మహేందర్, పొనమోని కావ్య, శెట్టి మణికుమార్, వంగూరి బాలకృష్ణ, జినుకల శ్రీకాంత్, పాపని ముత్యాలు భక్తులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రో పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమం

**విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యం**

**డిఎస్పి శివరాంరెడ్డి**



**చిట్యాల మార్చి 13(ప్రజా జ్యోతి):**
విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు చాలా ముఖ్యమని డిఎస్పి శివరాం రెడ్డి అన్నారు. చిట్యాల పట్టణంలో గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వివిధ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరము మాట్లాడుతూ చదువు వల్ల విజ్ఞానం పెరిగితే క్రీడల వల్ల సమాజంపై అవగాహన కలుగుతుందని శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఆటల వల్ల క్రీడాభి భాగంలో ఉన్నత ఉద్యోగాలు పొందవచ్చు అని తెలియజేశారువిద్యార్థులు చరవాణి అలవాటు పడి అనారోగ్యం పాలవుతున్నారని విద్యార్థులకు చరవాణి తో అవసరం ఉంటే తల్లిదండ్రుల దగ్గర ఉండి చదివించాలని కోరారు. సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి ఓటిపిని షేర్ చేయకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై నకిరేకంటి ధర్మ,ఎంఈఓ పానుగోతు సైదా నాయక్ పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పోత్కునూరి మధుసూదన్,ఏవో పోల గోవర్ధన్,రాము, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి:చత్రపతి చౌహాన్

## -ఏబీవీపీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్లకార్డులతో నిరసన




**నల్లగొండ మార్చి 13(ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చత్రపతి చౌహన్ అన్నారు. బడ్జెట్లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నలగొండ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్లకార్డులతో నిరసన తెలియజేస్తూ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న బోధనా సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని విశ్వవిద్యాలయాలకు బడ్జెట్లో బ్లాక్ గ్రాంట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈశాన్య రాష్ట్రాలలో విద్యారంగానికి బడ్జెట్లో 12 నుండి 13 % నిధులు కేటాయిస్తుంటే మన రాష్ట్రంలో అరకొర నిధులు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ విద్యార్థులకు విద్యా జీవన పథకాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ యూనివర్సిటీ కో కన్వీనర్ మౌనేష్,జిల్లా కన్వీనర్ జయందర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ,ఆవుల సంపత్, గణేష్,విగ్నేష్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# 17, 18 తేదీలలో అంగన్వాడీల 48 గంటల సమ్మె

## - సి డి పి ఓ కు సమ్మె నోటీస్ అందజేత



**మిర్యాలగూడ, మార్చి 13,( ప్రజాజ్యోతి ):** తమ సమస్యలను పరిష్కరిం చాలన్న డిమాండ్ తో అంగన్వాడీలు ఈనెల 17 18 తేదీలలో 48 గంటల పాటు సమ్మె నిర్వహించ నున్నారు ఈ సమ్మెకు సంబంధించిన నోటీసులు గురువారం సిడిపిఓ కార్యాలయంలో కవితకు అందజేశారు.ఈ సందర్భం గా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకు రాలు బొందు పార్వతి, సిఐటియు జిల్లా నాయ కులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి,తిరుపతి రామ్మూర్తి లు మాట్లాడుతూ ఐసిడి ఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ పథకాన్ని,మొబైల్ అంగన్వాడి సెంటర్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా ఆపాలని, అంగన్వాడీల సమస్యలను పరిష్కరిం చాలని కోరారు.అంగన్వా డీలను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పర్మినెంట్ చేయా లని,ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం 18 వేలు వేతనం ఇవ్వాలని డిమాం డ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలని, ఎండాకాలంలో ప్రభుత్వ పాఠశాలలకు సమానంగా వంటి పూట బడి,మే నెల అంతా ఇద్దరికీ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆన్ లైన్ యాప్ ల న్నిటిని రద్దుచేసి ఒకే యాప్ ఉండే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలి అన్నారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.వీటితో పాటు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే ప్రస్తుత జరుగు తున్న అసెంబ్లీ సమావే శాల్లో చర్చించి పరిష్కరిం చాలన్నారు. దీనికోసం ఈనెల 17, 18 తేదీలలో కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహిస్తున్నామని అంగన్వాడీలు,సంఘాలకు అతీతంగా అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయా లని కోరారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ నాయకులు స్వరాజ్యం, రాదాబాయి, ప్రమీల, అరుణ,సైదమ్మ,రషీద బేగం, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ సహకారంతో 5లక్షల తో సి సి రోడ్డు శంకుస్థాపన



**పాలక వీడు, మార్చి 13(ప్రజా జ్యోతి ):** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో అబివృద్ధి పనులు ఎం జి యన్ ఆర్ ఈ జి యస్ నిధుల క్రింద. శూన్య పహాడ్ గ్రామంలో 5 లక్షల తో సీసీ రొడ్డు. పనులకు శంకు స్థాపన చేసిన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నిమా నాయక్. ఇట్టి పనులకు సహకరించిన మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు,మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్,మాజీ జడ్పీటీసీ బుజ్జి మోతీలాల్ నాయక్ కి కృత్ఞతలు తెలిపిన గ్రామస్తులు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బీక్యా,గ్రామ పార్టీ అధ్యక్షుడు కేస్య,గ్రామ పెద్ద కాపు భీమా నాయక్,మాజీ ఉప సర్పంచ్ లు రామవత్ భంగ్య, చీనా మరియు సపవత్ రాము,సీనియర్ నాయకులు బొడ్కా ,అబ్రహం, వమురళీ శ్రీరాములు,శ్రీను,జాను, బాలు మీట్య, సర్మాన్ రవి,సైదులు,మోహన్,తదితర నాయకులు పాల్గొన్నారు

# హోలీ సంబరాల్లో జాగ్రత్తలు పాటించండి

## -ఎస్ఐ జి అజయ్ కుమార్



**నడిగూడెం, మార్చి 13, ప్రజా జ్యోతి:** నేడు జరగనున్న హోలీ పండుగ సంబరాల్లో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని నడిగూడెం ఎస్ఐ జి అజయ్ కుమార్ గురువారం తెలిపారు. గుంపులు గుంపులుగా ర్యాలీలు తీయరాదని, ఇతరులకు ఆటంకం కలగకుండా ప్రశాంత వాతావరణంలో హోలీ వేడుకలు జరుపుకోవాలని కోరారు మండల ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేసిన:బిజెపి నాయకులు




**చిట్యాల మార్చి 13(ప్రజా జ్యోతి):** చిట్యాల పట్టణంలో కృష్ణవేణి విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులకు బిజెపి నాయకులు కందటి చంద్ర రెడ్డి ఆర్థిక సాయంతో పరీక్ష ప్యాడ్లు స్టేషనరీ ను అందజేసిన బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్, చిట్యాల బీజేపీ పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్,చిట్యాల పట్టణ నాయకులు బానుక ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆవిర్భావ కరపత్రాలు ఆవిష్కరణ

**జనసేన పార్టీ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి**

**సూర్యాపేట నియోజకవర్గం జనసేన పార్టీ**

**నాయకులు అజయ్ జనసేన**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 13(ప్రజాజ్యోతి):** నేడు పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని సూర్యాపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అజయ్ జనసేన అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి,సినీ నటుడు పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏర్పడిన జనసేన ఆవిర్భావ సభ కరపత్రాలను గురువారం ఆవిష్కరించి మాట్లాడారు.తెలంగాణలో కూడా జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు.పిఠాపురంలో జరిగే జన సేన ఆవిర్భావ సభకు పెద్ద ఎత్తున జనసేన కార్యకర్తలు,అభిమానులు,తరలిరావాలని పిలుపునిచ్చారు.2014 లో స్థాపించిన జనసేన పార్టీ అంచలంచెలుగా ఎదుగుతూ ప్రజల ఆదరాభిమానాలను పొందిందని తెలిపారు.2029 లో జరిగే అసెంబ్లీ ఎన్నికల వరకు తెలంగాణలో జనసేన పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై పని చేయాలన్నారు.జనసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నెమ్మూరి శంకర్ గౌడ్,మునుగోడు నియోజకవర్గ ఇంచార్జీ గోకుల రవీందర్ రెడ్డి,ఖమ్మం ఇంచార్జీ మిరియాల రామకృష్ణ,ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మేకల సతీష్ రెడ్డి,హుజూర్ నగర్ ఇంచార్జీ నాగేశ్వరరావు,ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నెమ్మాని మహేష్, వంశీ,ఆరాల రమేష్ యాదవ్,లోకేష్,శ్రవణ్,శంకర్,బానోతు వంశీ,పడిదల మహేష్ తదితరులు పాల్గొన్నారు..

# లిటిల్ ఫ్లవర్ లో ఘనంగా వైజ్ఞానిక



**మిర్యాలగూడ, మార్చి 13,( ప్రజాజ్యోతి ):** పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో గురువారం " సీనియర్ జీనియస్ " పేరుతో శాస్త్ర వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి గాదే రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మారుతి అమరేందర్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. తరగతి గదిలో నేర్చుకున్న విద్యతో పాటు వివిధ మాధ్యమాలలో చూసిన శాస్త్ర సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకొని నూతన పరికరాలను ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. సోలార్ సిస్టం, డ్రిప్ ఇరిగేషన్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టం, హైడ్రాలిక్ ప్రెషర్ ప్రాజెక్ట్ వంటి నూతన ఆవిష్కరణ విద్యార్థులు తయారుచేసి ఆంగ్లంలో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా పట్టణ అధ్యక్షుడు శ్రీపతి శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్లు ముదిరెడ్డి నర్సిరెడ్డి,లావూరి రవి నాయక్, మిషన్ భగీరథ ఏఈ మహమ్మద్ ముజాహిద్దీన్ అన్వర్, పాఠశాల డైరెక్టర్ జీన్స్ జయరాజన్, హెడ్మాస్టర్ సుజయ్ కుమార్, యరగా ని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## జాగృతి డిగ్రీ , పీజీ కళాశాలలో 3 రోజుల టాస్క్ ట్రైనింగ్

### ముఖ్య అతిథిగా పాల్గొన్నడా.సూర్యనారాయణ రెడ్డి



**భువనగిరి,మార్చ్ 13(ప్రజాజ్యోతి):** జాగృతి డిగ్రీ %డ% పీజీ కళాశాల మరియు గవర్నమెంట్ సంస్థ అయిన టాస్క్ ఆధ్వర్యంలో 21 సెంచరీ ట్రాన్స్ఫరబుల్ స్కిల్స్ అనే అంశం పైన మూడు రోజుల పాటు జరిగిన ట్రైనింగ్ గురువారం ముగిసింది.ఇందులో భాగంగా మొదటి రోజు పబ్లిక్ స్పీకింగ్ బ్లూప్రింట్ ఏఐ టూల్స్,స్టేజ్ ఫియర్ రెండవ రోజు క్రిటికల్ థింకింగ్ మరియు కమ్యూనికేషన్ మూడవరోజు టీం వర్క్ లీడర్షిప్,క్వాలిటీస్ సోషల్ స్కిల్స్ మరియు ఎమోషనల్ ఇంటెలిజెన్స్,అనే అంశాలపై ట్రైనింగ్ నిర్వహించారు.ఈకార్యశాలను టాస్క్ ప్రతినిధి ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ రామ్ మనోజ్ విద్యార్థులకు పైన తెల్పిన వివిధ అంశాలపై ఆక్టివిటీ ఓరియెంటెడ్ ట్రైనింగ్ నిర్వహించారు.ఈసందర్భంగా జాగృతి విద్య సంస్థలచైర్మెన్ డా.బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కల్పించిన ఈ ట్రైనింగ్ ,ప్రోగ్రామ్స్ ను సద్వినియోగ పర్చు కోవాలని సూచించారు.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్,మణిపాల్ రెడ్డి అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# సభాస్థలిని పరిశీలించిన డిఎస్పి రవి



**తుంగతుర్తి, మార్చి 13,(ప్రజా జ్యోతి):** ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై శాసనసభల్లో చట్టబద్ధత కల్పించిన సందర్భంగా ఈ నెల 16న తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో భారీ బహిరంగ సభా స్థలి తో పాటు పార్కింగ్ ప్రదేశాలను గురువారం సూర్యాపేట డిఎస్పి రవికుమార్ సీఐ శ్రీను నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. వెంపటి రహదారిలో మార్కెట్ యార్డ్ లో ఏర్పాటుచేసిన సభాస్థలి ని పరిశీలించిన డీఎస్పీ రూట్ మ్యాప్ వివరాలను సీఐ శ్రీను నాయక్ ద్వారా తెలుసుకున్నారు. సభాస్థలి ప్రాంగణం, గ్యాలరీ ఏర్పాటు, పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి పలు సలహాలు సూచనలు చేశారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా బందోబస్తు చర్యలు చేపట్టాలన్నారు. తుంగతుర్తి ఎస్ఐ క్రాంతి కుమార్, మద్దిరాల ఎస్సై వీరన్న, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, దాసరి శ్రీను,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తప్పట్ల శంకర్, కలకొట్ల మల్లేష్, పెద్ద బోయిన అజయ్, మాచర్ల అనిల్,బొడ్డు వెంకట్, మంగళపల్లి నాగరాజు, గాయకుడు ఎర్ర అనుదీప్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# కవిత జన్మ దినోత్సవం



**కోదాడ టౌన్, మార్చి 13 (ప్రజా జ్యోతి):** జాగృతి' వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మ దినోత్సవాన్ని గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కోదాడలో ఘనంగా నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారిణిగా, జాగృతి వ్యవస్థాపకురాలిగా, ఎమ్మెల్సీగా నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న ధీశాలి కవిత అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, మాజీ కౌన్సిలర్లు మేదర లలిత, కందుల చంద్రశేఖర్, మామిడి రామారావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ సంపెట ఉపేందర్, పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు పిట్టల భాగ్యమ్మ, సంగిశెట్టి గోపాల్, కర్ల సుందర్ బాబు, దొంగరి శ్రీనివాస్, షేక్ అబూబకర్, జమ్ముల ప్రసాద్, చీమ శ్రీనివాసరావు, బచ్చలకూరి నాగరాజు, చలిగంటి వెంకట్, గొర్రె రాజేష్, జానీ అర్ట్స్, షేక్ ఖాజా మొహినుద్దీన్, షేక్ యూసఫ్, బొర్ర వంశీ, ఎండీ ఆసిఫ్, సిద్దెల రాంబాబు, గంధం శ్రీనివాస్, కలకొండ వెంకటనారాయణ, కుదుముల సైదులు, గడ్డం ఏసు, వేముల వీరబాబు, రెడ్డెబోయిన నరేష్ యాదవ్, నవీన్, సిద్ధూనాయక్, దీపక్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ధర్నా



**చిట్యాల మార్చి 13(ప్రజా జ్యోతి):** పుర ప్రజలకు కూడా ఉపాధి పనులు కల్పించాలి ఇంటి పన్నులు చెల్లించలేకపోతున్న పేదలు ప్రజలకు కొనుగోలు శక్తి పెంచే విధంగా ప్రభుత్వాల నిర్ణయాలు ఉండాలి చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉపాధి పనులు కల్పించి ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు చిట్యాల మున్సిపల్ కార్యాలయం ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ చిట్యాల పట్టణం సమగ్రంగా అభివృద్ధి చెందకపోవడం వల్ల ఇక్కడి ప్రజలు పనులు లేక అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు మున్సిపల్ పరిధిలో ఉపాధి హామీ పనులైనా కొనసాగించాలి లేదంటే చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసి పేదలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు ఇంటి పనులపై వేసే రెండు శాతం వడ్డీని రద్దు చేయాలని అన్నారు. పట్టణంలో నీటి ఎద్దడి రాకుండా మురుగునీటి సమస్య లేకుండా పరిష్కరించాలని కోరారు అనంతరం మున్సిపల్ కమిషనర్ వీరేందర్ కు వివిధ డిమాండ్లతో కూడినటువంటి వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య,జిట్ట సరోజ,పట్టణకార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు అరూరి శ్రీనివాస్ ఐతరాజు యాదయ్య లడే రాములు,గుడిసె లక్ష్మీనారాయణ పాలమాకుల అర్జున్ జిట్ట స్వామి మేడి సుగుణమ్మ,అక్కెనపల్లి నాగయ్య,జిట్ట రమాదేవి,కడకంచి అందాలు బొడ్డు బాబురావు, ఎల్లేష్,డివైఎఫ్ఐ నాయకులు అవిశెట్టి కిరణ్,పెరుమాళ్ళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల తల్లిదండ్రులకు ఆటల పోటీలు-పలువురిని ఆకట్టుకున్న ఆటల పోటీలు

### చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న పిల్లల తల్లిదండ్రులు

**కోదాడ టౌన్, మార్చి 13 (ప్రజా జ్యోతి):**కోదాడ,స్థానిక 17వ వార్డు నయా నగర్ లో గల కె ఐ డి జెడ్ ఈ ఈ పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీలకు ముఖ్యఅతిథిగా మాజీ వార్డ్ కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు పాల్గొని డైస్ వేసి ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒడిదుడుకులు నిత్యజీవితంలో వంటగదికే పరిమితమైన తల్లిదండ్రులకు ఆటల పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు మనం ఒక నాడు చిన్న పిల్లలమే మేము మీలానే ఆడుకున్నాము ఇవి మా తీపి జ్ఞాపకాలు అని పిల్లలకు చెబుతూ ఆటలలో చక్కని ప్రతిభ కనబరిచారని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యాన్ని పిల్లల తల్లిదండ్రులు అభినందించారు. అనంతరం కౌన్సిలర్ ఆటలు వాడి తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల



యాజమాన్యం గులామ్ మంజూర్,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

### -అనాథ పిల్లల మధ్య ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

**కోదాడ టౌన్, మార్చి 13 (ప్రజాజ్యోతి):** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు గురువారం కోదాడ కు సమీపంలోని అశోక్ నగర్ లో గల శనగల రాధాకృష్ణ అనాథాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో అనాథ పిల్లల మధ్య వేడుకలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ అభిమాన నాయకురాలు కవిత ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధరావత్ లక్ష్మణ్, నాగ శేఖర్, శంకరాచారి నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన సెక్టోరియల్ అధికారులు

**చిట్యాల మార్చి 13(ప్రజా జ్యోతి):**చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వట్టిమర్తి ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ మండలి సభ్యులు ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.విద్యార్థుల ప్రాథమిక అక్షరాస్యత సంఖ్యా నైపుణ్యాల పెంపుదల అమలు తీరును పరిశీలించారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల ప్రత్యేక తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు రెడ్డి యాసిన్ మహమ్మద్ రామచంద్రయ్య సిఆర్పి జై కాంత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి మాధవి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

**చిట్యాల మార్చి 13(ప్రజా జ్యోతి):**చిట్యాల మండలము సుంకనపల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఎంఈఓ కావలి విజయ్ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఏం శ్రీనిధి, ఉపాధ్యాయుల పలువురు విద్యార్థులు ఆయా పాత్రలో చక్కగా నిర్వహించారు అనంతరము ఉన్నత ప్రదర్శన కనబరిచిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ శాంతాకుమారి, ఉపాధ్యాయులు వి కల్పన,బి అహల్య,విద్యా వాలంటరీలు ఎం రాధిక తదితరులు పాల్గొన్నారు.



**ఉరుమడ్ల ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం:**

ఈ రోజు ఉరుమడ్ల గ్రామం ప్రాథమిక పాఠశాల లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు వివిధ రకాల పాత్రలు పోషించి చూపరులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పట్ల మౌనిక,ఉపాధ్యాయులు యాదయ్య,శిరీష తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు హోళీ శుభాకాంక్షలు :ప్రియదర్శిని మేడి



**చిట్యాల మార్చి 13(ప్రజా జ్యోతి):**హోళీ పండుగను పురస్కరించుకుని రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు హోళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సాహాలతో హోళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

# బిసి బాలుర గురుకులంలో ప్రవేశాలకు ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలి

### - ప్రిన్సిపాల్ నవీన్ కుమార్

**మిర్యాలగూడ, మార్చి 13,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ మండలం లోని అవంతిపురంలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే తెలంగాణ వెనకబ డిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయం లో 6.7.8 మరియు 9.వ తరగతి ( ఇంగ్లీష్ మీడియం) లో 2025 - 2026 విద్యా సంవత్సరానికి గాను ఖాళీ సీట్లలో ప్రవేశం కొరకు బీసీ ఎస్సీ,ఎస్టీ,ఓసి,ఈ బీసీలకు చెందిన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్లు ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అభ్యర్థులు ఆన్ లైన్ లో ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల న్నారు. ఏప్రిల్ 20 ఆదివారం నాడు జరిగే ప్రవేశ పరీక్షలో కనబరిచిన ప్రతిభ మరియురిజర్వేషన్ల ఆధారంగా విద్యార్థుల ఎంపిక చేయబడునని అన్నారు.ఈ అవకాశాన్ని బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవా లని కోరారు.

# ఘనంగా ఎమ్మెల్సి కవిత జన్మదిన వేడుకలు



**పాలకవీడు, మార్చి 13 (ప్రజా జ్యోతి ):**పాలకవీడు మండలంలోని జానపహాడ్ దర్గా నందు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సి కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ బిఆర్ యస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండీ షోయబ్ ఆధ్వర్యంలో దర్గా నందు పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి పండ్లు పంపిణి చేశారు ఈ కార్యక్రమం లో రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ తండ్రి పేరు చెప్పి రాజకీయాల్లోకి రాలేదు తండ్రి బాటలో పయనించి రాజకీయాల్లోకి వచ్చింది బతుకమ్మతో తెలంగాణ సంప్రదాయాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పింది ప్రత్యర్థుల కుట్రలను చిత్తు చేస్తూ దొంగ కేసులకు తలొగ్గేది లేదు అని ధైర్యంగా చాటి చెప్పి ప్రజలకై తన జీవితాన్ని అంకితం చేసినడాటర్ అఫ్ ఫైటర్ కల్వకుంట్ల కవితక్క ఆ జానపహాడ్ సైదన్న ఆశీస్సుల తో ఇంకొన్నో జన్మదినాలు చేసుకోవాలి అని వారు అన్నారు ఈ కార్యక్రమం లో హరిత సేన ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ ఇంచార్జి ఇంజమూరి రాజేష్, పాలకవీడు మహిళా అధ్యక్షురాలు మమత, అంజి యాదవ్, గుర్రాల శ్రీకాంత్, ముస్తాక్, శ్రీను నాయక్, రాజశేఖర్ నాగుల్ మీరా, మేష్ నాయక్, షేక్ బాబు శూన్యంపహాడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్ నాయక్, జన్పహాడ్ దర్గా గ్రామ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్, రమేష్ నాయక్, రవి నాయక్ సాయి చరణ్ , సైదులు, కిషోర్, తవ్రియ వెంకటేశ్వర్లు వి. కిరణ్ టోనీ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు